## ముందుకు వచ్చిన మియాపూర్ భూముల ముచ్చట

### రేవంత్ రెడ్డి ఆరోపణలతో రాజుకున్న రాజకీయం





16లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం11, ఫిబ్రవరి, 2023 | 16 పేజీలు


# వేళా.. పాళా లేకుండా.. విద్యుత్.. కోతలు

- జాడలేని 24 గంటల కరెంట్
- ఎండిపోతున్న మిర్చి తోటలు
- పగలు, రాత్రి కలిపి 8 గంటలే సరఫరా
- రైతుల ఆందోళన



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా పగటిపూట విద్యుత్‌లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2018 జనవరి నుంచి 24 గంటపాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ప్రారంభించారు. నాలుగేళ్లపాటు ఈ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకున్నా ప్రస్తుత నెల రోజుల నుంచి రైతులు మళ్లీ కరెంట్ కష్టాలు ఎదుర్కొంటూ రాత్రి పూట మిర్చి తోటల వద్దకు వెళ్తున్నారు. విద్యుత్ అధికారులు అప్రకటిత కోతలను అమలు చేస్తున్నారు.

2 లో..

# కోట్లు కొల్లగొడుతున్న రోడ్డు పనులు




16లో..

- పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఐటిడిఏ అధికారులు
- దామరవాయి నుండి మంగపేట వెళ్ళే రోడ్డును పట్టించుకోరా ..?
- అంకంపెల్లి, కొండపర్తి, ఊరట్టం రోడ్లకు ఇప్పట్లో మోక్షం లేనట్లేనా ..?
- అటవీ శాఖ అనుమతులు ఇచ్చినా ఐటిడిఏకు పట్టింపు లేదాయే
- రోడ్డు సౌకర్యం లేక గిరిజనులకు ఎన్నో అవస్థలు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించుటకు కేంద్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి గాను కోట్లాది రూపాయలను మంజూరు చేసింది. కానీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా పనులు సక్రమంగా చేయక మధ్యలోనే వదిలేశారనే ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని దామెరవాయి నుండి మంగపేట వెళ్లే రోడ్డు అధ్వానంగా మారిందంటున్నారు. దామరవాయి నుండి కొత్తూరు వరకు 5 కిలోమీటర్ల దూరం రోడ్డు నిర్మాణం కోసం 6 నెలల క్రితం మొరంతో పనులు చేపట్టారు. రోటింగ్ చేయకుండా వదిలేశారు.

# 24గంటల కరెంట్ ఇవ్వాలని షర్మిళ ధర్నా



- రాష్ట్రానికే దిక్కులేదు
- దేశానికి ఉచిత కరెంటు ఇస్తాడట

2 లో..

**రఘునాథపల్లి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి సబ్‌స్టేషన్ ముందు వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిళ ధర్నాకు దిగారు. ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా శుక్రవారం 232వ రోజు జనగామ జిల్లా రఘునాథపల్లి మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా షర్మిళ మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇస్తున్నాం అని కేసీఆర్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. కరెంట్ కోతలు లేకుండా పాలన అని అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్దాలు చెపుతున్నారని అన్నారు. రైతులకు 24గంటలు కరెంటు ఇస్తున్నాం కాబట్టే మేము పవర్‌లో ఉంటామని కేసీఆర్ దొంగల ముఠా చెపుతుందని అన్నారు.

# మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై డీఈఓకు ఫిర్యాదు



16లో..

# జాడలేని 24 గంటల కరెంట్



(మొదటి పేజీ తరువాయి..)

పైఅధికారుల ఆదేశాలతో అలా వ్యవహరించాల్సి వస్తుందాని విద్యుత్ అధికారులు చేతులెత్తేస్తున్నారు. కన్నాయిగూడెం మండలంలో మిర్చి తోటల వేల ఎకరాల్లో వేయగా, వరి పొలాలకు ప్రస్తుతం నీటి అవసరం ఎంతో ఉండగా కరెంట్ కోతలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. జల వనరుల నిండా నీరు, కోతలు లేని కరెంట్ ఉందన్న ధీమాతో రైతులు పెద్ద ఎత్తున మిర్చి సాగు చేశారు. ఈ సీజన్లఓ విద్యుత్ కోతలు ప్రారంభమై త్రీఫజ్ర్ సరఫరాపై ఆంలు మొదలయ్యాయి. 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా పగటిపూట, రాత్రి, పగటి కలుపుకుని 10 నుంచి 13 గంటల విద్యుత్ మాత్రమే సరఫరా చేస్తున్నారు. ఒక ప్రాంతంలో పగటిపూట త్రీఫేజ్ కరెంట్ ఉంటే మరో ప్రాంతంలో రాత్రిపూట సరఫరా చేస్తున్నారు. త్రీఫేజ్ కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఏటూరు, సింగారం, చింతగుడెం, పలు గ్రామాల్లో మిర్చి, పొలాలకు అవసరమై నీరు అందక ఇప్పుడిప్పుడే బీటలు వారుతున్నాయి. బీటలు వారిన పొలాలను మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావాలంటే నిరంతర నీటి సరఫరా అవసరమవుతుంది. ఆలోగా మిర్చి మొక్కలు ఎండి పోతున్నాయి. మండలంలో ఉదయం, రాత్రి కలిపి కేవలం 8 గంటలపాటే విద్యుత్ వస్తుందని రైతులు చెబుతున్నారు.

### పెరిగిన విద్యుత్ వినియోగం

కన్నాయిగూడెం మండలంలో కరెంట్ 10 నుంచి 13 గంటల పాటు మాత్రమే త్రీఫేజ్ కరెంట్ ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అనూహ్యంగా ఎండలు పెరిగిపోవడం, వరిసాగు ఇతర పంటల సాగు పెరగడంతో విద్యుత్ వినియోగం ఎక్కువయింది. విద్యుత్ అవసరాన్ని బట్టి ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు త్రీఫేజ్ కరెంట్ ఇస్తున్నామని, షిఫ్టుల వారీగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయితే పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. రైతుల వాట్సాప్ గ్రూపులలో విద్యుత్ శాఖ అధికారులు చేస్తున్న పోస్టులే త్రీఫేజ్ సరఫరా లేదన్న విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో పవర్ గ్రిడ్‌పైన అధికలోడ్ పడడంతో వ్యవసాయానికి త్రీఫేజ్ సప్లయి ఇవ్వడంలో గత నెల రోజుల నుంచి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

### వాట్సప్ మేసేజ్ ఎప్పుడూ వస్తుందో తెలియదు

వరంగల్ సీఎండి కార్యాలయం నుంచి ఫోన్ మేసేజ్ వస్తేనే త్రీఫేజ్ ఇవ్వడం జరుగుతుంది. మేసేజ్ ఎప్పుడు వస్తుందో సబ్ స్టేషన్ ఉద్యోగులకు కూడా తెలియదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని అని అధికారులు వాట్సాప్ గ్రూపులలో పోస్టులు చేస్తుండడం కరెంట్ కష్టాలకు అద్దం పడుతున్నది. త్రీఫేజ్ విద్యుత్ సరఫరాను 24 గంటలపాటు కొనసాగించి వ్యవసాయానికి ఇబ్బందులు లేకుండా చూడాలని, రాత్రిపూట కాకుండా పగటిపూటే త్రీఫేజ్ కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, బీజేపీ, వైఎస్ఆర్‌టీపీ, సీపీఐ రాజకీయపక్షాలు రైతులకు మద్దతుగా ఆందోళనలు చేపడుతున్నారు. త్రీఫేజ్ కరెంట్‌ను 24 గంటలపాటు కొనసాగించాలని, గతంలో యూనిట్‌కు గరిష్టంగా రూ.20 వరకు చెల్లించి ప్రైవేట్ నుంచి కొనుగోలు చేసి సరఫరా ఏసిన పరిస్థితులు ఉండగా ఇప్పుడు మార్కెట్‌లో యూనిట్‌కు రూ.7 ధర ఉన్నా విద్యుత్ సరఫరాపై ఆంక్షలు విధించడం సరికాదని రైతు సంఘాలు తప్పుపడుతున్నారు.

### కెంట్ ఎప్పుడు వస్తుందో తెలుయడం లేదు : సుగ్గుల సంజీవ్ ఏటూరు రైతు

ఎనిమిది ఎకరాలు మిర్చి సాగు చేశారు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడో పోతుందో తెలియడం లేదు. ఇచ్చిన త్రీఫేజ్ కరెంట్ ఎలాంటి సమాచారం లేకుండానే పదిసార్లు ట్రిప్పవుతుంది. కరెంట్ పోతుండగా పారిన నీరు ఇంకిపోతున్నాయి. నిరంతరంగా నడిపిస్తేనే వడి పారుతది. మాటామాటికి కరెంట్ కట్ చేయడంతో మోటార్లు కాలిపోతున్నాయి. రాత్రి 11 నుంచి ఉదయం ఏ సమయానికి కరెంట్ పోయేది తెలియదు. వ్యవసాయానికి నిరంతరం కరెంట్ ఇచ్చి పంటలను కాపాడాలని కోరారు.

## 101 బిందెలతో అమ్మవారికి నిండు స్నానం

**-ముత్యాలమ్మ జాతరలో ఐదవ రోజు పవిత్ర జలాలు తీసుకువచ్చిన మహిళలు**

**-మహిళలకు అమ్మవారి తాంబూళాలు అందించిన ఆలయ కమిటీ**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరలో ఐదవ రోజు అమ్మవారికి 101 బిందెల పవిత్ర జలాలతో నిండు స్నానాన్ని చేయించారు. దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర ఈ నెల 6న ప్రారంభమైంది. 9 రోజుల పాటు నిర్వహించే ఈ జాతరలో అమ్మవారిని ప్రతి రోజు నూతన పట్టు వస్త్రములు, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జాతర 5వ రోజు శుక్రవారం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఆడపడుచులు పుణ్య స్నానాలు ఆచరించి తమ ఇంటి వద్ద నుండి పవిత్ర జలాలను బిందెలతో అమ్మవారి దేవాలయంకు తీసుకుని వెళ్ళి దేవాలయం ప్రక్కనే వెలసి ఉన్న రావి, వేపచెట్టు ఉన్న ప్రాంతంలో అమ్మవారి ప్రతిరూపానికి నిండు స్నానాన్ని చేయించారు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి పుణ్యస్నానం ఆచరించేందుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయానికి వచ్చిన మహిళలకు ఆలయ కమిటీ ఆద్వర్యంలో అమ్మవారి దేవాలయం తరుపున తాంబూలాలు (పసుపు, కుంకుమ, ప్రసాదం, జాకెట్టు)ను అందించారు. దేవాలయానికి వచ్చిన మహిళలు, భక్తులు రావి, వేపచెట్టు ఉన్న ప్రాంతంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర 5వ రోజు చుట్టుపక్కల ప్రాంతానికి చెందిన అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. దేవాలయం ప్రాంగణం వద్ద నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా రాత్రి 8 గంటలకు తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి వారిచే నిర్వహించిన సతీ సినీ ఆర్కెస్ట్రా ప్రేక్షకులను అలరించింది.

### -శనివారం ప్రేమ్‌కుమార్ ఆర్ట్ సాంస్కృతిక కార్యక్రమం

ఉభయ రాష్ట్రాలలో పేరుగాంచిన సూపర్ డూపర్స్ ప్రేమ్‌కుమార్ ఆర్ట్స్ వారిచే శనివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి తెలిపారు. ఉభయ రాష్ట్రాలలో ప్రసిద్ధి గాంచిన టీవీ సినీ ఆర్టిస్టులచే ఆర్గనైజర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా మాత్తేరు వారిచే ప్రేమ్‌కుమార్ ఆర్ట్ సినీ సూపర్‌డూపర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించి విజయవంతం చేయాలని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.

## 24గంటల కరెంట్ ఇవ్వాలని షర్మిళ ధర్నా

(మొదటి పేజీ తరువాయి..)

ఇందులో వాస్తవం ఉందో లేదో తెలంగాణ రైతాంగానికి అంతా తెలుసునని, అసలు విద్యుత్‌శాఖ అధికారులకు ఎప్పుడు కరెంటో వస్తుందో తెలియదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల ఎకరాల్లో వ్యవసాయం సాగు అవుతుందని, పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులు ధర్నాలు చేస్తుంటే కేసీఆర్‌కు మాత్రం కనపడటం లేదా, అసెంబ్లీ వేదికగా పిచ్చి పిచ్చి ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ కంటికి రైతుల ఆందోళనలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ దిక్కులేదు కానీ దేశం మొత్తం 24గంటల కరెంటు వ్యవసాయానికి ఇస్తాడట, ఆబ్‌కి బార్ కిసాన్ సర్కార్ అని పిచ్చిమాటలు చెబుతు పిట్టల దొర లెక్క టోపీ పెట్టుకుని విమానాల్లో తిరిగి పిట్టల దొర మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఎనిమిదివేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే 24గంటల కరెంటు ఇవ్వాలని కేసీఆర్‌ను డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గౌరవ బోయిన సమ్మయ్య, నియోజకవర్గం ఇన్‌చార్జి సంఘాల ఇర్మియ, జిల్లా అధ్యక్షుడు ఊరటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ముసిపట్ల నరేష్, జిల్లా నాయకుడు బక్క జంపన్న పాల్గొన్నారు.





## 16న జాబ్‌మేళా

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ, యువత పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బి ఫార్మసీ, ఐటిఐ, డిప్లొమా, బిటెక్ చదివి 18 సంవత్సరముల నుండి 30 సంవత్సరములు వయసు గల నిరుద్యోగ గిరిజన యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 16న జాబ్ మేళా నిర్వహిస్తున్నాట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్, సర్టిఫికెట్లుతో 16వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో యువజన శిక్షణ కేంద్రం నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరని, పూర్తి సమాచారం కొరకు 814384096 ఫోన్ నెంబర్‌ను సంప్రదింఇ వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

## భారతీయ జనతా పార్టీ ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**

భద్రాచలం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి రాంమోహన్‌రావు, శక్తి కేంద్రం ఇంచార్జ్ అన్నం హరీశ్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి అనుగుల రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ని గద్దె దింపి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో భద్రాచలం నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయలని ప్రజలను, కార్యకర్తలను కోరారు. గ్రామపంచాయతీకి నిధులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే కట్టించాలని అన్నారు. సొమ్ము కేంద్రానికి సోకు కేసీఆర్‌ది అని అన్నారు. గ్రామాల్లో ఒకప్పుడు ఎరువుల బస్తాల కోసం రైతులు లైన్‌లో చెప్పులు పాస్బుక్కులు పెట్టి ఎదురుచూసేవారు. రైతులకు ఎరువుల బాధలు తీర్చేందుకు ఎప్పుడో మూతపడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని 6300 కోట్లతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పున: ప్రారంభించారు అని అన్నారు. తెలంగాణలో ప్రజలు విద్యుత్ అవసరాలను తీర్చేందుకు రామగుండం ఎన్టీపీసీ ద్వారా 85 కోట్లతో 4000 మెగావాట్లతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేశారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ హామీ అమలు కాలేదు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ త్రినాధరావు, జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీస్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు కోటేశ్వరి, చర్ల మండల అధ్యక్షులు కన్నయ్య, భద్రాచల మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షుడు సుదర్శన్, కిసాన్ మోరాన మండల అధ్యక్షులు జయరాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఉపేందర్, ఓబీసీ నియోజకవర్గ మీడియా కన్వీనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు వింటూ.. వైఫల్యాలను ఎండగడుతూ..

**-ధాన్యం తరుగు రైతుబంధుకు కేటాయింపు -హామీలే తప్పా అభివృద్ధి శూన్యం -నర్సంపేటలో మరో కేసిఆర్ పాలన కొనసాగుతుంది -యాత్రలో మాజీ ఎమ్మెల్యే గాటు విమర్శలు**




**చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

ప్రచార ఆర్భాటం తప్పా నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ లేదని ఇచ్చిన హామీలు నెరవేర్చక నర్సంపేటలో మరో కేసిఆర్ పాలన కొనసాగుతుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో చేపట్టిన హాత్‌సేహాత్ జూడో పాదయాత్ర శుక్రవారం మండలంలోని గుంటూరుపల్లి, బీమ్లాతండా, రాంసింగ్‌తండా, లచ్చునాయక్, హర్యాతండా, అక్కల్‌చెడ గ్రామాల మీదుగా కొనసాగింది. ఆయా గ్రామాల్లో దారిపొడవును మాజీ ఎమ్మెల్యేకు ప్రజలు స్వాగతించి నీరాజనం పలికారు. వారందరిని పేరు, పేరున పలకరిస్తూ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు. అలాగే అడుగడుగునా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వింటూ వైఫల్యాలను ఎండగట్టసాగారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నర్సంపేట, చెన్నారావుపేట ప్రాంతంలో గతంలో చేసిన అభివృద్దే తప్పా ప్రస్తుతం ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. పంట రుణమాఫిని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. అంతేగాక నర్సంపేటలో పారి శ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే చేసిందేమిలేదన్నారు. ప్రతిదానికి సమావేశాలు ఏర్పాటు చేసి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నాడన్నారు. ఇలాంటి మోసపూరిత దగాకోరు పాలనకు చరమగీతం పాడాలన్నారు.

**ధాన్యం తరుగు రైతుబంధుకు తరళింపు...**

కాగా రైతుబంధు, రైతుబీమా అందిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం రైతులను నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. ధాన్యం తరుగుతో రైతులను మోసం చేస్తున్నాడన్నారు. అలాగే మండలంలో రహదారులు దుర్భరంగా మారాయన్నారు. ప్రజలు, ప్రయాణికులు, ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి చలనం లేదన్నారు. అలాగే నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్న బంగారు తెలంగాణలో రైతులను కరెంటు సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలు చైతన్యవంతం కావాలన్నారు. ఇప్పటికైనా కార్యకర్తలు, నాయకులంతా ఐక్యంగా ఉండి ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీని భలోపేతం చేయాలన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ాంటి పథకాలను అమలు చేయక టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసిందేమిలేదన్నారు. కాగా పలు చోట్ల మాజీ ఎమ్మెల్యే పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, పిసిసి సభ్యులు రామానంద్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, ఎస్టీసెల్, మైనార్టీసెల్, కిసాన్ సెల్ అధ్యక్షులు వీరన్ననాయక్, అమిరోద్దిన్, సంపత్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్




**ములుగు రూరల్ ప్రభాతవార్త:**

శుక్రవారం రోజున ములుగు జిల్లా ములుగు మండలం శ్రీనగర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అథిధులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు ధారావత్ రవీంద్రనాయక్ ములుగు జిల్లా బిజెపి అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు చేస్తున్న ముఖ్యమంత్రిని గద్దె దింపి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో ములుగు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయాలని ప్రజలను కార్యకర్తలను కోరారు. గ్రామపంచాయతీకి నిధులు కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేంద్ర నిధులతోనే అవుతుందని అన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ లైట్లు సిసి రోడ్లు రైతు వేదికలు వైకుంఠధామాలు వీటన్నిటికీ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే కట్టించాలని అన్నారు. సొమ్ము కేంద్రానికి సోకు కేసీఆర్‌ది అని అన్నారు. గ్రామాల్లో ఒకప్పుడు ఎరువుల బస్తాల కోసం రైతులు లైన్‌లో చెప్పులు పాస్బుక్కులు పెట్టి ఎదురుచూసేవారు. రైతులకు ఎరువుల బాధలు తీర్చేందుకు ఎప్పుడో మూతపడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని 6300 కోట్లతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పున: ప్రారంభించారు అని అన్నారు. తెలంగాణలో ప్రజలు విద్యుత్ అవసరాలను తీర్చేందుకు రామగుండం ఎన్టీపీసీ ద్వారా 850 కోట్లతో 4000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేశారు. నరేంద్ర మోడీ ప్రజా వైద్యం కోసం బీబీనగర్‌లో ఎయిమ్స్ ఆసుపత్రిని ప్రారంభించారు. పల్లె నుంచి పట్టణానికిక అక్కడి నుంచి రాష్ట్రాలకు అనుసంధానం చేసే లింకు రోడ్లను మంజూరు చేసిన ఘనత బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పి అదేవిధంగా దళితులకు మూడేకరాలకు సాగు భూమి ఇస్తానని, నిరుద్యోగులకు నిరుద్యోగ ప్రతి 3116 ఇస్తానని మోసం చేశాడు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ హామీ అమలు కాలేదు. ములుగు నియోజకవర్గం నుండి రాష్ట్రానికి అతికంగా సంపదను తీసుకుపోతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. మల్లంపల్లి ప్రాంతంలో ఎర్ర మట్టి క్యారీలత్ రోడ్లు నాశనమైనా పట్టించుకునే పరిస్థితులలో లేడు. మల్లంపల్లి ప్రాంతంలో అనేక సంపదను దోచుకుపోతు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, పార్లమెంట్ కో కన్వీనర్ తక్కెల దేవేందర్‌రావు, నియోజకవర్గ నాయకులు తాటి కృష్ణ, భూక్య రాజునాయక్, భూక్య జోహార్‌లాల్, జిల్లా పాధిఅదికారులు ఏనుగు రవీందర్‌రెడ్డి, కర్ర సాంబశివరెడ్డి, శ్రీమంతుల రవీంద్రచారి, బాణాల రాజకుమార్, కొత్త సురేందర్, మహమ్మద్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి కోయిల కవిరాజ్, కన్నపల్లి ప్రవీణ్, కుమార్, నక్క రాకేష్, గుగ్గిల సుధాకర్, గుగులోతు రాజేందర్, ప్రవీణ్, ప్రవీణ్‌రెడ్డి, శివ దినేతష్, వెంకటేష్, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో కస్తూర్బా బాలికల ప్రతిభ



**నల్లబెల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

నేషనల్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2023 పోటీలలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రత్యేకాధికారి సునిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రతిభ కనబర్చిన విద్యార్థుల అభినందన సభను ఏర్పాటు చేశారు. ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ఈ నెల 6న నర్సంపేట పట్టణంలో నిర్వహించిన షాటోఖాన్ జపాన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో పాఠశాల నుండి 35మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. ఇందులో 17మంది బాలికలు బంగారు పథకాలు, ఏడు మంది బాలికలు వెండి పథకాలు 11 మంది బాలికలు కాంస్యపథకాలను సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. విజేతగా నిలిచిన బాలికలకు అభినందనలు తెలియజేయడంతో పాటు రాభోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి కన్నతల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కరాటే మాస్టర్ పప్పు విజయ్‌ను అభినందించారు.

## నేరాలు-దారుణాలు

# అందత్వాన్ని నివారించేందుకే కంటివెలుగు




**దుగ్గొండి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదలకు వరమని డాక్టర్ వనమాల అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో శుక్రవారం కంటివెలుగు ముగింపు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కళ్లల్లో నకలు పడకుండా చూసుకోవాలన్నారు. కండ్ల చూపు మందగించిన వారు వెంటనే కంటి పరీక్షలు చేయించుకొని కళ్లజోళ్లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, పవన్‌కుమార్, హెచ్ఇవో సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆప్తాలిక్ ప్రసన్నజ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంతి పాదయాత్రను విజయవంతం చేయాలి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

ఈ నెల 12న ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి నల్లబెల్లి మండలంలో తలపెట్టిన పాదయాత్రను మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆదివారం నాడు మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో మాధవరెడ్డి పాదయాత్ర ప్రారంభమై మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ కాలనీల్లో కొనసాగుతూ లెంకాలపల్లి, నందిగామ, రేలకుంట గ్రామాలలో పర్యటన ఉంటుందన్నారు. గ్రామ గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు, ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, కార్యదర్శి జట్టి రాంమూర్తి, మామిండ్ల కొమురయ్య, కుసుంబ రఘుపతి, పవన్, మల్లయ్య, రమేష్, మోహన్, పోషాలు, నరేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన రాష్ట్ర సమాచార కమీషనర్ గుగులోత్ శంకర్‌నాయక్

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని ప్రపంప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయంను శుక్రవారం రోజున రాష్ట్ర సమాచార కమీషనర్ గుగులోత్ శంకర్ నాయక్ సందర్శించగా ఆలయ అర్చకులు హరిశశర్మ, ఉమాశంకర్లు వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా రామప్ప దేవాలయం విశిష్టత గురించి తెలుసుకున్నారు.

# పరకాల వార్త

## పదవతరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

*పర్వతగిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పదవతరగతి పరీక్షలు మరియు ప్రశ్నాపత్రం పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల నోడల్ ఆఫీసర్ జి.లింగారెడ్డి తెలిపారు. ఈ నెల 13వ తేదీన పర్వతగిరి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు పర్వతగిరి ఉన్నత పాఠశాలలో, 14వ తేదీన ఏనుగల్, కొంకపాక కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు కొంకపాక ఉన్నత పాఠశాలలో, 15వ తేదీన సోమారం ట్రైబల్ పాఠశాల విద్యార్థులకు అదే పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించబడును అని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ప్రతి సబ్జెక్టుకు సంబంధించి శిక్షణ పొందిన 7గురు రిసోర్స్ పర్సన్లు ప్రశ్నాపత్ర సరళిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహించబడును అని తెలిపారు. కావున ఈ అవగాహన సదస్సులో అందరు విద్యార్థులు పాల్గొనునట్లు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సోమారం గ్రామంలో కంటివెలుగు పరీక్షలు

*పర్వతగిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



మండలంలోని సోమారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి కమల పంతులు జడ్పీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్ రైతుబంధు కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, సర్పంపచ్ రాపాక రేణుకా నాగయ్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటి రోగులను పరీక్షించి కళ్లజోళ్లను అందించారు. సర్పంచ్ బానోతు వెంకన్న, మాజీ ఎంపిటిసి మహ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వాహెదా, మెడికల్ ఆఫీసర్ అర్చన వైద్య సిబ్బంది మల్టీ వర్కర్లు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

*పర్వతగిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



నిరుపేద మైనార్టీ విద్యార్థులను గురుకుల పాఠశాలలో చేర్పించాలని జిల్లా కోఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్, ఎంపిపి కమల పంతులు రైతుబంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ సోమవారం సర్పంచ్ రాపాక రేణుకా నాయగ్య, వర్ధన్నపేట గురుకుల పాఠశాల బాధ్యులు శివాజీ, వెంకన్నలు కోరారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివే ఒక్కో విద్యార్థి ఒక లక్ష ఇరవై వేల రూపాయలు వెచ్చించి చదివిస్తుందని వారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలని వారు కోరారు. శుక్రవారం నాడు వర్ధన్నపేట మైనార్టీ గురుకుల పాఠశాల పిల్లల అడ్మిషన్స్ కై ప్రచారం చేస్తూ తురుకుల సోమవారం గ్రామానికి వచ్చి సర్పంచ్ ను, ఎంపిటిసిని ప్రజాప్రతినిధులను కలిశారు. ఈ కార్యక్రమంలో గొరుగుట్టతండా సర్పంచ్ బానోతు వెంకన్న, మాజీ ఎంపిటిసి మహమ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వామేదా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆత్మబంధువు మోడీ

### -బిజెపి నేత చింత సాంబమూర్తి

*పరకాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*




దేశ ప్రజల ఆత్మబంధువు ప్రధానమంత్రి నరేంద్రమోడి అని బిజెపి నేత చింత సాంబమూర్తి అన్నారు. స్థానిక బస్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద రాష్ట్ర పార్టీ కమిటి పిలుపు మేరకు శుక్రవారం స్ట్రీట్ కార్నర్ సభ జరిగింది. పట్టణంలోని 60వ బూత్ ఇంచార్జి ఆర్పి జయంత్‌లాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాంబమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రెండోసారి బిజెపి అధికారంలోకి వచ్చాక పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఉచిత గ్యాస్, మరుగుదొడ్ల నిర్మాణం, బాలింతల కిట్టు, రైతులకు రూ.6వేలు, ఎరువుల సబ్సిడీ మద్దతు, ధర నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన లాంటి సంక్షేమాన్ని కల్పించారన్నారన్నారు. కరోనా కాలం నుండి ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం అందిస్తున్నారని వివరించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ కేసిఆర్ మాయమాటల హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. కేసిఆర్ ఎమ్మెల్యే ధర్మారెడ్డిలు రెండోసారి అధికారం కట్టబెడితే మోసగించారని పరకాలలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కేవలం కాంట్రాక్టు పనులకే ప్రాధాన్యత నిస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నియోజకవర్గ నేత రెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకుండా పేదల భూములు లక్షోని వేలాది కోట్లను సంపాదించుకున్నారని ఎమ్మెల్యే ధర్మారెడ్డిని విమర్శించారు. డాక్టర్ ఫిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటి నూతన భవనం నిర్మించిన ఇప్పటికీ మోక్షం లేదని ఎద్దేవా చేశారు. ప్రతి యేటా వర్షాకాలంలో మమత నగర్, శ్రీనివాస కాలనీలు ముంపుకు గురువుతున్న శాశ్వత చర్యలు తీసుకున్న దాఖలాలు తొమ్మిదేళ్ల కాలంలో లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కావం గురుప్రసాద్, పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, కౌన్సిలర్లు, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, పట్టణ ఇంచార్జి మేకల రాజవీరు, ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం, మిడిదొడ్డి నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, మారేడుగొండ భాస్కరచారి, దూఖాసి వెంకటస్వామి, మామిండ్ల సారంగపాణి, మెంతుల సురేష్, బలభద్ర రాజు, మంద రామేశ్వర్, అల్లె నరేష్, కొలనుపాక సాయి, లడ్డు, బండారి కృష్ణ, చేరపల్లి సునిల్, పైండ్ల రంజిత్, సంగ నరేష్ పాల్గొన్నారు.

## పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎర్రబెల్లి ఉషాదయాకర్

*రాయపర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక ఫ్యూయల్స్ (హిందుస్థాన్ పెట్రోల్ పంపు)ను శుక్రవారం తెలంగాణరాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహనాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గారే నర్సయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, సూదుల దేవేందర్, లేతాకుల సుమతియాదవరెడ్డి, గాదె హేమలత, రవీందర్‌రెడ్డి, ఎంపిటిసిలు, బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రాంచందర్, నిర్వాహకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ముస్లిం చౌద్రిగా జమాలుద్దిన్

*పరకాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

పరకాల పట్టణ ముస్లిం చౌద్రిగా ఎండి జమాలుద్దిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పక్ బోర్డు మేనేజింగ్ కమిటి అధ్యక్షులు జలాలుద్దిన్ ఆధ్వర్యంలో స్థానికులు శుక్రవారం ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంతకు ముందు ముస్లిం యూత్ సలామత్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. ఇంత వరకు చౌద్రీలుగా చలమాణి అవుతున్న ఎండి.



రంజాన్ అలీ సాబీర్‌లు శుభకార్యాలు జరిగిన పంచాయతీ జరిగిన డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కాగా చౌద్రీలుగా చలామణి అవుతున్న వారిని తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు సాదిక్ అలీతో పాటు సభ్యులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేద మహిళకు ఆర్థిక సాయం

*పాల్వంచ, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*



ఇల్లెందుకు చెందిన నిరుపేద మహిళ కుంచపర్తి పుష్పకు ఆర్యవైశ్య, వర్తక సంఘం నాయకులు ఆర్థిక సాయం చేశారు. తన భర్త చనిపోవడంతో తన ఇద్దరు కుమార్తెల పోషణలో, వారిలో ఒక అమ్మాయి పూర్తిగా దివ్యాంగురాలు. ఇంకొక అమ్మాయి వనజ డిగ్రీ చేస్తూ గ్రూప్‌వన్ పరీక్షకు కోచింగ్ తీసుకుంటుంది. ఆ కోచింగ్‌కు రూ.44 వేలు ఫీజు కట్టాలి. అతి కష్టంపై రూ.10 వేలు కట్టారు. మిగిలిన 34 వేలు కట్టాల్సి ఉంది. అయితే యాజమాన్యం ముందు ఒక రూ.10 వేలు కట్టండి మిగతా డబ్బులు ఆరు నెలల్లో ఇవ్వండి అని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న చలువాది ప్రకాష్, వసుంధర జ్యువెలరీ రామారావులు కలిసి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో చలువాది రాజ్యలక్ష్మీ, మానస, వనజ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడల్ మాస్టర్ సమీుద్దీన్‌ను అభినందించిన డీఎస్పీ

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*



హైదరాబాద్ లాల్‌బహదూర్ ఇండోర్ స్టేడియంలో ఐదవ ఆలిండియా మాస్టర్ పవర్ లిఫ్టింగ్ గేమ్స్ జరిగాయి. కొత్తగూడానికి చెందిన పవర్ హౌస్ జిమ్ కోచ్ ఎండీ సమీయుద్దీన్ ఈవెంట్స్‌లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం తన కార్యాలయంలో సమీయుద్దీన్‌ను శాలువతో సత్కరించారు. భవిష్యత్తులో ఒలంపిక్స్‌లో పాల్గొనేలా మరింత సాధన చేయాలని ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ కీర్తిని చాటిచెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రైనర్ కృష్ణారావు, దస్తగిరి, సుబ్రహ్మణ్యం, రాజా, పాషా, లారెన్, రాజేష్, రమేష్‌లు అభినందనలు తెలిపారు.

# పీజీ పరీక్షలను పరిశీలించిన ఉపకులపతి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :**

కేయూలోనిర్వహిస్తున్న ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ పీజీ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్షా కేంద్రంలో పరిశీలించారు. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ కేయూ పరిధిలో డిగ్రీ, పీజీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎలాంటి అవకతవకలు జరగకుండా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షాకేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేశామని అన్నారు. ఉపకులపతి వెంట కళాశాల ప్రిన్సిపల్ బన్న ఐలయ్య, వైస్‌ప్రిన్సిపల్ హనుమంతు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్యమల్లారెడ్డి,



డాక్టర్‌జ్యోతి, డాక్టర్ నహీదా పాల్గొన్నారు.

# జీవ వైవిధ్యంపై విద్యుత్ ఐస్కాంత ప్రభావం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :**

కేయూలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన వివిధ పోటీపరీక్షలకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం జీవ వైవిధ్యంపైన విద్యుత్ అయస్కాంత వర్ణపటం ప్రభావం అను అంశంపై సైన్స్ అండ్ టెక్నాలజీ పోటీ పరీక్షలలో సుదీర్ఘ బోధన అనుభవం కలిగిన చంద్రస్వామి విద్యార్థులు ఉద్దేశించి ఉపన్యసించారు. ఎలక్ట్రో మాగ్నెటిక్ రేడియేషన్ ప్రభావం, జీవ వైవిధ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుపుతూ విద్యార్థులకు సూచనలు సలహాలు, పోటీపరీక్షలలో మేళకువలను నేర్పించారు. శుక్రవారం దాదాపు 300మంది విద్యార్థులు హాజరయ్యారు. శనివారంకూడా సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన అంశంపై మూడు గంటల నుంచి 6గంటల వరకు వెంకట్రామయ్య సెమినార్‌లో కోచింగ్ నిర్వహిస్తున్నట్లు కేయూ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ కోచింగ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ నాగయ్య తెలిపారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :**

ఏబీవీపీ కాకతీయ యూనివర్శిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్శిటీ మొదటి గేట్‌వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే కుట్రలో భాగంగానే ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించిందన్నారు. ఉద్దేశ పూర్వకంగానే యూనివర్శిటీలను నిర్లక్ష్యం చేస్తున్నారని, తద్వారా యూనివర్శిటీలను ఎత్తివేయాలని కుట్రపన్నుతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ పై ఆధారపడి 95శాతం మంది బీసీ, ఎస్సీ,ఎసీన విద్యార్థులు విద్యను కొనసాగిస్తుంటే కనీసం 5500కోట్ల బకాయిలు చెల్లింపులకు కూడా బడ్జెట్ కేటాయించలేదంటే ఇది పూర్తిగా ఫీరియంబర్స్‌మెంట్‌ను ఎత్తివేసే కుట్ర అని ఆరోపించారు. విద్యార్థుల భాగస్వామ్యంతో విద్యార్థి పరిషత్ చేపట్టే ఉద్యమ పర్యవసనాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనివర్శిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, రాష్ట్ర బాధ్యులు అంబాల కిరణ్, గట్టుప్రశాంత్, కొలిపాక వంశీ, క్రాంతి, గోపాలకృష్ణ, మల్లేశ్, సాయి, శివాజీ, సాయివంప్రసాద్, కిషోర్, అశోక్, మహేష్ పాల్గొన్నారు.

# ఆదివాసీలకు బిఎస్పీ అండగా ఉంటుంది

**గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గ్రామ ఆదివాసీలకు బిఎస్పీ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా ఇంచార్జి శివరాజ్, కార్యదర్శి దార ప్రసాదరావులు అన్నారు. దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని బిఎస్పీ నాయకులు శుక్రవారం సందర్శించి గ్రామ వాసులతో మాట్లాడారు. వన్యప్రాణుల సంరక్షణ పేరుతో గ్రామాన్ని ఖాళీ చేయించాలనే ప్రభుత్వ ఆలోచన సరైంది కాదన్నారు. ఆదివాసీల స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గ్రామం వదిలి వెళ్లేటట్టుగా ప్రభుత్వం ఒత్తిడి తెచ్చినా గ్రామస్తులు భయపడాల్సిన పని లేదన్నారు. పార్టీ విజయకాంత్, తోకల నాగరాజు, హేమంత్, సీత, కృష్ణ,



# కంటి వెలుగు శిబిరం ప్రారంభించిన తహసిల్దార్



**కేసముద్రం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని తహసిల్దార్ అబిద్‌అలీ శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షలు చేయించుకొని అద్దాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వైద్యులు సురేష్, దేవేందర్, కిషన్, ఎంపిటిసి సభ్యురాలు పింగిలి రజిత, ఎఎన్ఎం కవిత పాల్గొన్నారు.




## కేయూ ఫార్మసీ కళాశాలలో 3కెరన్ పోస్టర్ ఆవిష్కరణ



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :**

కేయూ ఫార్మసీ కళాశాలలో 3కెరన్ పోటీలను ఈనెల 12న ఉదయం ఆరు గంటలకు నిట్ కాజీపేట నుంచి పబ్లిక్ గార్డెన్ హన్మకొండ వరకు రాజు ఏరోబిక్ అండ్ డాన్స్ వారి ఆధ్వర్యంలో ఒలంపిక్స్ వారి సహకారంతో చక్రవర్తి హాస్పటల్ బాలసముద్రం వారి సౌజన్యంతో జరిగే ఈ త్రికె రన్ పోస్టర్‌ను ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య గాదె సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సమ్మయ్య మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ఈ త్రికే రన్‌లో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య నర్సింహారెడ్డి, ఆచార్యకృష్ణవేణి, తరంగిణి, రాజ్‌కుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ ఉషా, డాక్టరన భాగ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలలో ముగ్గురు డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :**

కేయూ డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలలో ముగ్గురిని మాల్‌ప్రాక్టీస్ కింద బుక్‌చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరిని, భవితా డిగ్రీ కాలేజీలో ఒకరిని మాల్‌ప్రాక్టీస్ కింద బుక్ చేసినట్లు వివరించారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**కేసముద్రం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పాత్రికేయుడు ఆవుల యుగేంధర్ తండ్రి మల్లయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి, పోలీస్‌అధికారి అంబటి రవీందర్‌లు శుక్రవారం పరామర్శించారు. ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మల్లయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. ఎమ్మెల్యే సతీమణి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండి నజీర్, కమటం శ్రీనివాస్, రామరాజు యాకన్న, కొంగర కుమార్, మహేశ్వరచారి, శ్రీనివాసరెడ్డి, యాకరాజ్యం, గోపి, హైమద్ పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పోడు భూములపై ప్రస్తావించిన ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త
పోడు భూముల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇటీవల తగు ఆదేశాలు ఇచ్చినందున గ్రామాల్లో ఎఫ్ఆర్సీ కమిటీలు ఏర్పాటు చేసి రాజకీయాలకు అతీతంగా నిజమైన పోడు హక్కుదారులను గుర్తించడం జరిగింది. ఎఫ్ఆర్సీ కమిటి గుర్తించిన వారందరిని సబ్ డివిజన్ లెవల్ కమిటీ సైతం గుర్తించడం జరిగిందని తదుపరి చర్యలకు డీఎల్సీ రికమండ్ చేయడం జరిగింది. తర్వలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా పట్టాలు అందుకుంటారనే విశ్వాసం ఉంది. పోడు రైతులకు హక్కు పత్రాలిచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ వారు ఒక విషయాన్ని గుర్తు చేసుకోవాలి వారు హక్కుపత్రంలో చూపించిన ఫారెస్ట్ బ్లాక్ వేరు, లైంగిట్యూడ్, లాటిట్యూడ్ వేరు... కాంగ్రెస్ హయాంలో అసంపూర్ణమైన హక్కు పత్రాలను అందజేశారు. దీని వల్ల అక్కడ అధికారులు కరెండు ఇవ్వాలన్నా, బోర్లు వేయాలన్నా కొంత ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. అధికారులు, పోడు రైతుల మధ్య సమన్వయం లేకుండా అయ్యింది. దీని కంతటికి వారు ఇచ్చిన అసంపూర్ణ హక్కు పత్రాలే కారణం అందుకే రైతులు సమ్మతితో పునర్ పరిశీలించి ఆ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నర్సంపేట నియోజక వర్గంలో 68 గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సభలో నేను స్వయంగా పాల్గొన్నాను. పోడు రైతులు పలు వినతులను అందజేసారు. కలెక్టర్, డీఎంఓకు అందజేయడం జరిగింది. ఒకసారి ఈ అంశంపై సర్వే నిర్వహించి రైతులకు ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పోడు భూములపై అడిగిన ప్రశ్నాలకు స్పందించిన ముఖ్యమంత్రి కేసిఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సరైన పంథాలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఈ సమస్య ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులు ఎవరైతే పోడు



భూములను సాగు చేసుకుంటున్నారో వారందరికీ తప్పకుండా భూములను ఇస్తామని తెలిపారు. పోడు భూములకు సంబంధించిన సర్వేను కూడా అటవీ అండ్ రెవిన్యూ శాఖల ద్వారా పూర్తి చేసి సిద్ధంగా ఉంచామని తెలియజేశారు. ఈ పోడు భూముల పంపిణి తర్వాత ఇంకా ఎవరైనా భూమి లేకుండా, ఉద్యోగం, లేకుండా, జీవనోపాధి లేకుండా గిరిజనులు ఉన్నట్లయితే దళితబంధు తరహాలో గిరిజన బంధును కూడా తప్పకుండా ప్రారంభిస్తామని ఈ సందర్భంగా సభాముఖంగా తెలియజేశారు.

# హామీలను నిలబెట్టలేని ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒక్కటే

నల్లబెల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త
కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమ నేతగా ప్రజలను నమ్మించి అనేక హామీలను ఇచ్చి ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి రాగానే ఆ హామీలను విస్మరించడంతో ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒకే విధంగా ఉందని వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు, బిజెపి సీనియర్ నేత తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి బిజెపి ప్రజా భరోసా యాత్ర శుక్రవారం మండలంలోని మేడపల్లి, రాంపూర్, గొల్లపల్లి, ఆసరవెల్లి, కొండాపూర్, మూడుచెక్కలపల్లి గ్రామాల్లో కొనసాగించారు. వీరి భరోసా యాత్రకు మద్దతు పలుకుతూ ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల



అశోక్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి ముఖ్యమంత్రి కేసిఆర్ నెరవేర్చలేదని రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల విషయంలో కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంలో కోతలు లేని కరెంటు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాభోయే రోజుల్లో ప్రధాని నరేంద్రమోడి దేశ వ్యాప్తంగా చేసిన అభివృద్ధిని దేశ ప్రజలు గుర్తించారని దీనికి అనుగుణంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ప్రజా అభిష్టానికి అనుగుణంగా పరిపాలన కొనసాగించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కుటుంబ పాలన లేని ఏకైక పార్టీ పరిపాలించేది భారతీయ జనతా పార్టీయే అని వారు గుర్తు చేశారు. బంగారు తెలంగాణ అంటే అందరికి అన్ని విధాలుగా ఉపాధి కల్పన చేపట్టడమే తప్పా మరొకటి కాదని అది బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ఇంచార్జి రేసు శ్రీనివాస్, డివిజన్ కన్వీనర్ నర్సింగరావు, మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శులు బొట్ల పవన్, వల్లె రమేష్, ఉపాధ్యక్షులు వేముల రాజు, మామిండ్ల ఐలయ్య, పరపాటి సాయికిరణ్, అనిల్, రాకేష్, నాగయ్య, శ్రీనివాస్, సాయి, యాదగిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలనకు చరమగీతం పాడండి

నర్సంపేట, ఫిబ్రవరి, 10, ప్రభాతవార్త
రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను తరిమికొట్టేందుకు ప్రజలందరు ఏకమయ్యే సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి కేసిఆర్ నియంత పాలన నుండి విముక్తి చెందాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిన అవసరం ఉందని ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. హాత్‌సేహాత్‌జూడో పాద యాత్రలో భాగంగా శుక్రవారం మండలం లోని గుంటూరుపల్లి గ్రామంలో పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందనే ఆశపడ్డ ప్రజల నోట్లో ముఖ్యమంత్రి కేసిఆర్ మన్నుపోశాడని మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేశాడన్నారు. వ్యక్తిగతమైన పథకాలను ప్రవేశపెట్టి కమీషన్లకు కక్కుర్తి పడి సొంత లాభాపేక్ష కోసమే పనులు చేస్తున్నాడే తప్పా ప్రజా సంక్షేమం కోసం ఏమాత్రం కాదన్నారు. తెలంగాణకు ముందు ఎన్నో హామీలను ఇచ్చి విస్మరించాదన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. రైతులకు 24గంటల ఉచిత కరెంటు అని చెప్పి మోసం చేశాడని గత 20 రోజుల నుండి నిత్యం కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో సంబంధిత ట్రాన్స్‌కో ఎఇ, డీఈలకు కూడా తెలియని దుస్థితిలో ఉందన్నారు. ఒక పక్క రైతులు చీడపీడలకు పంటలు దెబ్బతిని నష్టాలను ఎదుర్కొంటుంటే ప్రస్తుతం ఉన్న పంటలను రక్షించుకోవడానికి కష్టాలు పడుతుంటే మరోపక్క కరెంటు కష్టాలు మొదలయ్యాయన్నారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా బహిరంగ సభల సాక్షిగా టిఆర్ఎస మంత్రులు ఎమ్మెల్యే దేశంలో రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇచ్చిన ఘతన తెలంగాణదే అని మోసపూరిత ప్రసంగాలు చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు సైతం రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. 2018 ఎన్నికల ముందు రెండో సారి అధికారంలోకి వస్తే ఏక కాలంలో రూపాయలు లక్ష రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారం అనుభవించి నాలుగేండ్లు గడుస్తున్నా రైతుల రుణమాఫీ కాలేదని ఆయా సహకార సంఘాలు, బ్యాంకుల పరిధిలో రైతుల నుంచి ముక్కు పిండి వడ్డీలు వసూలు చేస్తున్నారన్నారు. మూడు ఎకరాల భూమి ఊసే లేదని ఎక్కడ ఒక్క డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కట్టలేదని మోసపూరిత మాటలతో కాలం వెల్లదీస్తూ మూడోసారి అధికారం చేపట్టడం కోసం ఎత్తుగడలు వేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రాభోయే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదన్నారు.



నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాటలతో కాలం గడుపుతున్నాడే కాని అభివృద్ధికి పాటుపడటం లేదన్నారు. వ్యక్తిగత టిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ నాయకుల వ్యక్తిగత ఆస్తులు పెరుగుతున్నాయే తప్పా ప్రజలు ఆర్థికంగా ఎదగడం లేదని నిరుపేద బాదలు పోవాలంటే కాంగ్రెస్ పాలన అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, పలువురు నాయకులు, మహిళా నాయకురాల్లు ఆడెపు రమ, పద్మబాయి తదితరులు పాల్గొన్నారు. గుంటూరుపల్లి నుండి పాదయాత్ర చెన్నారావుపేట మండలంలో కొనసాగింది.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త
నూతన వధూవరులను నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. శుక్రవారం నర్సంపేట పట్టణ కేంద్రంలో సిటీజన్ ఫంక్షన్ హాల్‌లో నమస్తే తెలంగాణ రిపోర్టర్ విజయ్-కవిత గార్ల కుమార్తె సాయి శ్రీ -సందీప్ గార్ల వివాహ వేడుకల్లో నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇటుక బట్టి కార్మికుల వేతనాలను పెంచాలి




నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త
ఇటుకబట్టి కార్మికుల వేతనాలను పెంచాలని భారత సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ డిమాండ్ చేశారు. మట్టిలో పుట్టి మట్టిలో పెరిగి మట్టినే నీళ్లుగా చేసుకొని సేవ చేస్తున్న మట్టి మనుషుల వేతనాలను పెంచాలని శుక్రవారం నర్సంపేటలోని స్థానిక ఐఎఫ్టియు కార్యాలయం నుండి ర్యాలీ తీసి లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడుతూ ఇటుక తయారీ రంగంలో వేతనాలను ప్రతి సంవత్సరం పెంచుకుంటున్న సందర్భంలో గత సంవత్సరం 2022 డిసెంబర్ 31తో గడువు ముగియడంతో పెరుగుచున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాల్సిన బాధ్యత యాజమాన్యం మీద ఉన్నప్పటికి అటువైపుగా కృషి చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని యజమానుల మొండి వైఖరికి నిరసనగా నేడు లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందని ఇప్పటికైనా కార్మికులు ఇచ్చిన డిమాండ్లతో కూడిన నోటీసుకు స్పందించి యజమాన్యం కార్మిక వర్గంతో చర్చలు జరిపి డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల కుమార్, జిల్లా కోశాధికారి రాజేందర్, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, కార్మిక నాయయకులు కొమురయ్య, నరసయ్య, పెద్ద సమ్మయ్య, జనార్ధన్, బాబు రవి, పి.చిరంజీవ, జే.రాజు, పి.రమేష్, కుమారస్వామి, సంగి నర్సయ్య, నీలం రవి, ఎం. రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పప్పు దినుసుల సాగుతో అధిక లాభాలు



చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త
పప్పు దినుసుల సాగుతో అధిక లాభాలు సాధించవచ్చుని పిఎసిఎస్ చైర్మన్ మురహరి రవి అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని రైతు వేదికలలో ప్రపంచ పప్పు దినుసుల దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం ఈ యొక్క పప్పు దినుసుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. దానిలో భాగంగా రైతులు పెద్ద ఎత్తున పప్పు దినుసుల పంటల సాగు విధానం సాగు విధానంతో పాటు వచ్చే చీడపీడలను అరికట్టే పద్దతులు దిగుబడి రాబడులను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిటీయం త్రివేణి, ఏటీఎం జ్యోతితో పాటు రైతులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిది

**- రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గుగులోత్ శంకర్ నాయక్**

**ములుగు టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు వజ్రాయుధం లాంటిదని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అప్పీల్ హియరింగ్‌లో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగిన దరఖాస్తు దారులు, పౌర సమాచార అధికారులతో 27 కేసులకు సంబంధించి విచారణను కమీషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ సెక్షన్ 6 (1) ప్రకారం ప్రజలు కోరిన సమాచారాన్ని సెక్షన్ 7 (1) ప్రకారం 30 రోజుల్లో అందించాలని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర సమాచార కమీషనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆర్టీఐ విధులు, పరిధి రాష్ట్ర సమాచార కమీషన్ ద్వారా పరిష్కరించిన వివరాలను వెల్లడించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబు దారీ తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని సకాలంలో ఇవ్వాలని అన్నారు. సెక్షన్ 7 (1) ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వని యెడల మొదటి అప్పీలు చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మొదటి అప్పీలెట్ అథారిటీ ఉండి పరిష్కారం చేయని యెడల 19 (3) ప్రకారం రాష్ట్ర సమాచార కమీషనర్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ములుగు జిల్లాకు చెందిన 27 కేసుల విచారణ నిర్వహించి దరఖాస్తు దారులకు కోరిన సమాచారం సత్వరమే అందించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం సమాచారాన్ని దరఖాస్తు దారులకు సకాలంలో అందించాలని అన్నారు. పౌర సమాచార అధికారులు 17 అంశాలతో కూడిన సమాచారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రదర్శించాలన్నారు. ఆర్టీఐ 2005 పౌర సమాచార అధికారి మొదటి అప్పీలెట్ అథారిటీల పేరు, హోదా, ఫోన్‌నంబర్ వివరాలతో కూడిన బోర్డును తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీఐకి చెందిన రిజిష్టర్లను సమగ్రంగా నిర్వహించాలని, పౌరులకు సమాచారం అందిస్తూ, సత్వర పరిష్కారానికి రాష్ట్ర కమీషనర్



చర్యలు చేపడుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సెకండ్ అప్పీలెట్ అథారిటీకి దరఖాస్తు చేస్తే రాష్ట్ర కమీషన్ 6 నెలలలోపు కేసు విచారణ చేపడుతున్నామని అన్నారు. రాష్ట్రస్థాయిలో 39 వేల కేసులల్లో 34 వేల పైచిలుకు కేసులను, ములుగు జిల్లాలో 140 అప్పీల్లకు గాను 90 అప్పీల్లను పరిష్కరించామని అన్నారు. ఆర్టీఐ పై ప్రజలను చైతన్య పరచడంలో మీడియా సహకారం అందించాలని అన్నారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ గణేష్, డీఆర్ఓ రమాదేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయభాస్కర్ ఆర్టీఐ కమీషనర్‌కు స్వాగతం పలికారు.

# వితంతు ఒంటరి మహిళల సంక్షేమంపై అసెంబ్లీలో చర్చించక పోవడం బాధాకరం

**-- ఓమ్స్ డైరెక్టర్ సంద బాబు**

**ములుగు టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

నిస్సహాయ స్థితిలో ఉండి అన్నిరంగాల్లో వెనుకబడిన వితంతు ఒంటరి మహిళా కుటుంబాల సంక్షేమంపై సంబంధిత శాఖల మంత్రులు అసెంబ్లీ సమావేశంలో ఊసెత్తక పోవడం బాధాకరమని వితంతు ఒంటరి మహిళా సమస్యల సాధన సంక్షేమ సంఘం డైరెక్టర్ సంద బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్, రేషన్ బియ్యం మీదనే వారి కుటుంబాలు గడవటం కష్టమనే విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. వితంతు ఒంటరి మహిళా కుటుంబాలు ఈ ఆధునిక కాలంలో కూడా సమాజ వివక్షతకు గురికావడం విచారకరమని, ప్రభుత్వం వారి పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రత్యేకంగా విద్యావకాశాలు కల్పించి, వారి సంక్షేమం కోసం ప్రత్యేక మహిళా శాఖను ఏర్పాటు చేయాలన్నారు. సమాజ వివక్షత నుండి విముక్తి పొందినప్పుడే సాధారణ మహిళలతో సమానంగా ముందుకుసాగి వారి



జీవనోపాధులను మెరుగుపరుచుకుంటారని అన్నారు., క్షేత్ర స్థాయిలో వితంతు, ఒంటరి మహిళా కుటుంబాల పరిస్థితి, వారి పిల్లల భవిష్యత్ అత్యంత దయనీయంగా ఉందని, ప్రభుత్వం అనుకున్నంత మెరుగ్గా వారి కుటుంబాలు లేవని అన్నారు. అత్యంత పేదరికంలో మగ్గిపోవడటంతో పూట గడవటమే కష్టంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిసారించి వారి సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపకల్పన చేసి అమలుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## సన్‌రైజ్ హైస్కూల్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**ములుగు టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని సన్‌రైజ్ హైస్కూల్‌లో పాఠశాల కరస్పాడెంట్ పెట్టెం రాజు ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య నియమాల గురించి వివరించారు. తమ నైపుణ్యాలతో వండిన విద్యార్థులను, పండ్లతో వివిధ ఆకృతులను తయారు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయులు రుబీనా, వినోద్‌లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**- రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గుగులోత్ శంకర్ నాయక్**

**ములుగు టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

సమాచార హక్కు చట్టాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై ఓరియెంటేషన్ ప్రోగ్రాం సమాచార హక్కు చట్ట యాక్ట్ 2005 వివిధ సెక్షన్లపై జిల్లా అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ శంకర్ నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో పౌర సమాచార అధికారి పేరు, హోదా, ఫోన్ నెంబర్‌లతో కూడిన సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సమాచారం కోరిన వ్యక్తులకు 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గణేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య, సీపీఓ ప్రకాశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అల్లెం సుదర్శన్ స్మారకార్థం క్రీడోత్సవాలు

**ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని అంకన్నగూడెం గ్రామంలో కీర్తిశేషులు అల్లం సుదర్శన్ జ్ఞాపకార్థం ఈ నెల 13 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతి రూ. 10 వేలతో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతి రూ. 5 వేలతో పాటు షీల్డ్, తృతీయ బహుమతి రూ. 3016 లతో పాటు షీల్డ్ లు అందజేయబడతాయని అన్నారు. ములుగు, గోవిందరావుపేట, తాడ్వాయి, కొత్తగూడ మండలాల నుండి క్రీడాకారులు పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం అంకన్న గూడెం కాకతీయ యువజన సంఘం సభ్యులకు 7337283596 కి ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, ఎమ్మెల్కే సీతక్క, కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, సిఐ రాంజిత్ కుమార్, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, తహసీల్దార్ సత్యనారాయణ రావు, ఎస్.ఐ ఓంకార్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని ముఖ్య సలహాదారుడు డా. అల్లెం అప్పయ్య తెలిపారు.

## మిషన్ భగీరధ కొత్త లైన్

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**

శుక్రవారం ఉదయం పాలంపేట గ్రామంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా కొత్త పైప్ లైన్ వేశారు. రామప్ప టెంపుల్ ముందు ఉన్నటువంటి ఇండ్లకు త్రాగునీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, దానిని గమనించిన పాలంపేట సర్పంచ్ డోలి రజిత వెంటనే స్పందించి మిషన్ భగీరథ డీఈ చరవాణిలో తెలుపగా వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీళ్లు త్వరలోనే పైప్ లైన్ ద్వారా వాటర్ అందిస్తామాన్నారు. శుక్రవారం రోజున పైప్ లైన్ వేశారు. దీనికి గ్రామ పక్షాన డీఈకి, సర్పంచ్ డోలి రజిత ధన్యవాదాలు తెలిపారు.

# ములుగు వార్త

## ఘనంగా పీఆర్టీయుటిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**టీచర్ల సమస్యల పరిష్కారమే పీఆర్టీయు లక్ష్యం**

**జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ**

**జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి**



**ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

పీఆర్టీయుటిఎస్ ఉపాధ్యాయ సంఘం ఆవిరా ్భవ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా కేం ద్రంలోని జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్య నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డిలు ముందుగా సామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించిన అనంతరం సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1971 ఫిబ్రవరి 9వ తేదీన ప్రారంభించబడిన పీఆర్టీయు సంఘం యాభై సంవత్సరాల కాలంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక జీవో లను తెచ్చిందని భవిష్యత్తులో కూడా అనే జీవోలు తెచ్చేది కూడా పీఆర్టీయుటిఎస్ సంఘమేనని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ, ఈహెచ్ఎస్ కార్డ్స్, ట్రాన్స్‌ఫర్ ్స, ప్రమోషన్స్ సాధించిన ఘనత ఒక్క పీఆర్టీయుదేనని అన్నారు. తదనంతరం జిల్లాలోని తొమ్మిది మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో 7 గురు విశ్రాంత ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతలలో సున్నం రాజిరెడ్డి, సుంకరి సంపత్, అజ్మీర సమ్మలు, బాసాని రామ్మూర్తి, మిద్దమీది సాంబయ్య, ఎమ్డీ. కుత్‌బుద్దీన్, చాగర్ల ఐలయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు చెరుకుల ధర్మయ్య, సానికొమ్ము ముకుంద రెడ్డి, గోవిందరావుపేట మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కణతల నాగేశ్వర్ రావు, పాద్య తులసీరాం, ములుగు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంచు ప్రభాకర్, పిట్టల మల్లయ్య, వెంకటాపూర్ మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం, ప్రధాన కార్యదర్శి అడిచర్ల రాజయ్య, తాడ్వాయి మండల ప్రధాన కార్యదర్శి తాటి దేవి వర ప్రసాద్, ఏటూరునాగరం ప్రధాన కార్యదిర్శ ఎస్.కె లయీమ్, నాయకులు గంట సంజీవ రెడ్డి, అంగోతు రాజు, మనోహర్, వేణుమాధవ్, ప్రవీణ, బండి ప్రవీణ్, బొల్లికొండ శ్రీనివాస్, ఆకుల తిరుపతి, యాదయ్య, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సీతక్క తీరు ద్వంద నీతికి నిదర్శనం

**ములుగు టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

అసెంబ్లీలో ములుగు ఎమ్మెల్యే సీతక్క తీరు ద్వందనీతికి నిదర్శనమని ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సీతక్క రాష్ట్ర ప్రభుత్వంపై అసెంబ్లీ ముందు చేసిన విమర్శలు సరికావన్నారు. ములుగు జిల్లా అభివృద్ధికి కృషి చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని దొరల పాలన, గడీల పాలన, రాక్షస పాలన నడుస్తుందనే ఆరోపణలు చేయడం విడ్డూరమని, ఏటూరునాగారం కేంద్రంలో డయాలసిస్ సెంటర్, అగ్నిమాపక కేంద్రం, ములుగు గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా ప్రకటించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. ములుగు జిల్లాలో ఆదివాసీ, గిరిజన, వెనుకబడిన ప్రాంతమైన ములుగు జిల్లా ప్రజల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని మెట్టమొదట హెల్త్ ప్రొఫైల్‌ను ప్రవేశపెట్టింది మరిచి పోయారా..? అని గుర్తు చేశారు. స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. జిల్లా ప్రజలు ఇకపై కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో ములుగు

## వరంగల్ తూర్పులో అభివృద్ధి గతంలో కొండా దంపతులు చేసిందే

### తూర్పులో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగి అక్కడే ఉన్నట్లు ఉంది
### మా హయంలో వేసిన శిలాఫలకాలను మార్చితే అభివృద్ధి అవుతుందా
### కబ్జాలు చేసి కూడబెట్టు కోవడంలో ఉన్న శ్రద్ధ తూర్పు ప్రజలపై లేదు
### కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మరళీధర్ రావు

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 10:** వరంగల్ తూర్పులో ఎమ్మెల్యేతో పాటు అనుచరులకు కబ్జాలు చేసి కూడబెట్టుకోవడంలో ఉన్నంత ఆశక్తి తూర్పు అభివృద్ధిపై ప్రజలపై లేదని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మరళీధర్ రావు అన్నారు. శుక్రవారం నగరంలోని 22వ డివిజన్‌లో టిపిసిసి అధ్యక్షుడు ప్రారంభించిన హాత్ సే హాత్ జోడో యాత్రను భాగంగా స్థానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ వాసులు కొండా దంపతులకు మంగళ హారతులతో స్వాగతం పలికి స్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో పర్యటించి డివిజ్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో తూర్పులో అధికార పార్టీ ఎమ్మెల్యేతో పాటు సహచర నాయకుల భూకబ్జాలు పెరిగి పోయాయని సామాన్యులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. డివిజన్‌లో ఎక్కడ తిరిగినా డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్ వ్యవస్థ, ప్రదాన కూడలిలో కనీసం డస్ట్ బిన్నులు కూడా లేని పరిస్థితిలో నగరంలోని డివిజన్లు ఉన్నాయని అన్నారు. వీధి దీపాలు కూడా సరిగా లేవని విద్యార్థులు స్కూల్ పిల్లలు వచ్చి పోయే క్రమంలో ఇబ్బందులకు గురి అవుతున్నామని కాలని వాసులు చెబుతున్నారని అన్నారు. రోడ్లపైనే చెత్త మురికి పేరుకు పోవడంతో ధర్గందంతో కాలనీలు నిండి పోతున్నాయని, సంవత్సరానికే 300 వందల కోట్లు నగరాభవృద్ధికి ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యేలు ప్రజాప్రతి నిదులు గ్రేటర్ వరంగల్ ప్రజలకు వివరించాలని అన్నారు. కొద్దోగొప్పో చేసిన పనులకు కాంట్రాక్టర్లను కమీషన్ల పేరుతో పీడించుకోవడంతో చేసిన పనులు నాసిరంకంతో అసంపూర్తిగా పూర్తి చేశారని అన్నారు. ఆరునెలలకు ఒకసారి పన్నులు మూడునెలలకు ఒకసారి కరెంటు బిల్లులు పెంచుతూ ప్రజలపై అదిక భారం మోపుతున్నారని ప్రజలు కనీస అభవృద్ధి మాత్రం గాలికి వదిలేసారని ఆరోపించారు. ఆరు నెలలు ఓపిక పట్టి రానున్న ఎన్నికల్లో కొండా దంపతులను గెలిపిస్తే తూర్పుకు పూర్వ వైభవం తీసుకు వస్తామని కబ్జాలు లేని తూర్పులో సుపరి పాలన అందిస్తామని అన్నారు.





## మిషన్ భగీరథ త్రాగునీరు నిలిపివేత



**మహబూబాబాద్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతి ఇంటికి శుద్దమైన త్రాగునీటిని అందించాలనే సంకల్పంతో జిల్లాలోని మరిపెడ మండలకేంద్ర సమీపాన మిషన్ భగీరథ ద్యాంను నిర్మాణం చెసి ఖమ్మంజిల్లా పాలేరు రిజర్వాయర్ నుండి త్రాగునీటిని ఆ ద్యాంలోకి పైప్‌లైన్‌ద్వారా తెప్పించి మహబూబాబాద్ జిల్లాతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే పాలేరు రిజర్వాయర్ వద్ద కొంత మరమత్తులు చెస్తుండడంతో ఈ నెల 13,14,15వ తేదీలలో త్రాగునీటి సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని శుక్రవారం జిల్లా పౌరసరఫర శాఖ అధికారి కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. అందుకు ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చెయాలని ఆ ప్రకటనలో పెర్కొన్నారు.

## మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలి

### అడిషనల్ కలెక్టర్ దివాకర్





**చిట్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణాలతో పాటు, మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ దివాకర్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మన ఊరు మన బడి కార్యక్రమాల నిర్వహణ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉన్నప్పటికి నిర్వహణపై నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ప్రశ్నించారు. పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఎంపిడివో రామయ్య, ఏపిఓ అలీమ్, పంచాయితీరాజ్, ఏఈ రవికుమార్, ఎంఈఓ రఘుపతి ఎంపిఓ రామకృష్ణ ప్రధానోపాధ్యాయులు ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## పాఠశాలలో క్షుద్రపూజల కలకలం

### భయాందోళనలో విద్యార్థులు, గ్రామస్థులు



**కురవి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** నేటి కంప్యూటర్ యుగంలో ఇంకా కొన్ని ప్రాంతాలల్లో అమాయక ప్రజలను కొంతమంది మంత్రాల పెరుతో క్షుద్రపూజలు నిర్వహిస్తున్నారు. దీన్ని నమ్మిన కొందరు నిత్యం ఎదో ఒక ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలం సుదనపల్లి ప్రభుత్వ పాఠశాలలో క్షుద్రపూజలు కలకలం రెపాయి. దీంతో విద్యార్థులు, గ్రామస్థులు భయాందోళనకు లోనైయ్యారు. అర్ధరాత్రి కొంతమంది పాఠశాల తరగతి గది తాళాలు పగులగొట్టి క్షుద్రపూజలు నిర్వహించారు. ఉదయాన్నే పాఠశాలకు చెరుకున్న విద్యార్థులు ఆ క్షుద్రపూజల ఆనవాళ్ళ చూసి ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఇలాంటి మూఢనమ్మకాలపై అధికారులు గ్రామస్థులను చైతన్య పరుచాలని పలువురు కోరుతున్నారు.

# తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

**కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం లచ్చతండాలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.... మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. ఖమ్మం జిల్లా నాయకులందరూ ఘన స్వాగతం పలికారు. ఈ యాత్ర తెలంగాణ ప్రజల జీవితాలలో మార్పు తీసుకురావాలని కోరారు. భట్టి విక్రమార్క శాసన సభ సమావేశాలు జరుగుతున్నందున రాలేకపోయారు. వారి ఆదేశాల మేరకు జిల్లా నాయకత్వంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి వెంకటరెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డిలు ఈ ప్రాంతంలో ప్రజలకు ఎన్నో సేవలు చేశారన్నారు. రామ్‌రెడ్డి వెంకటరెడ్డి వారి తుదిశ్వాస వరకు పార్టీ కోసం పనిచేశారు. ఇల్లందు నియోజకవర్గంలో వారు పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం 9సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రశేఖర్‌రావుని మట్టి కల్పించడానికి ప్రజలు పూనుకున్నారు. రూ. 5లోలు కోట్లు అప్పులు తీసుకొచ్చిండు ఈ పదేళ్ళలో ఒక్కొక్క నియోజకవర్గానికి కనీసం రూ. 20 వేల కోట్లు రావాలి...? వచ్చాయా...? రైతులకు రుణమాఫీ చేస్తామని చేయలేదని, వారి భూములు కోల్పోయే పరిస్థితికి వచ్చారని, కాంగ్రెస్ పార్టీ ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దాని నీరుగారిచే ప్రయత్నం జరుగుతుంది. శుక్రవారం రూ. 5కోట్లు ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం నీరుగార్చే ప్రయత్నం జరుగుతుంది.ఇ రూ. 8కోట్లు ఆరోగ్యశ్రీ పథకానికి బకాయి పడ్డారు. 2003 కంటే ముందు ఏ విధమైన విద్యుత్ కోతలు మళ్ళీ విద్యుత్ సంక్షోభం రాష్ట్రం ఎదుర్కోబోతోంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అందించారు. ఈనాడు 24గంటల విద్యుత్ అంటున్నారు... తప్పా ఏ మోటార్లకి కరెంటు అందటం లేదు. ప్రైవేట్ విద్యుత్ సంస్థల నుండి రూ. 14, 15లకు విద్యుత్ కొనుగోలు చేసి అందులో 50శాతం కమిషన్ ద్వారా లబ్ది పొందుతున్నారు. 2014 నుండి ఈ రోజు వరకు ఎన్నికల ప్రణాళికలో భాగంగా 24గంటల ఉచిత విద్యుత్ అని చెస్తేసి చెప్పున్నారు. దీని వెనకాల చంద్రశేఖర్‌రావు దోపిడీ లబ్దిదారులు హరీష్‌రావు, చంద్రశేఖర్‌రావు, కవితారావు ఖమ్మం జిల్లాలో కొచ్చిన నేను కమ్యూనిస్టులు ఒకటే చెబుతున్నా మీరు దోపిడీదారుల పక్షాన ఉంటారా... మా పక్షాన ఉంటారా...? ఆనాడు విద్యుత్ ఉద్యమం ఎత్తిన లేవడానికి మీ కారణం... మీరు కారణంగా ఆనాటి మీ కార్యకర్తలు బలి కాలేదా.... మిత్రులు వీరభద్రంని సాంబశివునికి ఎర్రజెండా నాయకులు పేదల కోసం అండగా నిలబడ్డారు. ఈ రోజు సంక్షోభంలో ఈ దోపిడీలో ప్రభుత్వంలో మీరు ఎందుకు మీ జెండాలని కలపట్లేదు. ఈ విద్యుత్ ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాల్సిందిగా టీపీసీసీ అధ్యక్షుడిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను. దోపిడీ దారుల పక్షన నిలబడటం మీకు అంతకన్నా మంచిది కాదని మా కమ్యూనిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నారు. తారక రామారావు, రేవంత్‌రెడ్డి ఆస్తుల మీద హైకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరపాలని నేను లేఖ రాస్తా...? మీరు సిద్దమా..? పారదర్శకమైన పరిపాలన ఉన్నప్పుడు సమాచారం ఇవ్వడానికి మీకు అంత ఇబ్బంది ఏంటి...? 111జీవో ద్వారా దొడ్డిదారిన భారీగా లబ్దిపొందారు. కేటీఆర్ శాఖల్లో ఉన్న 11జావో పరిధిలో వట్టి నాగులపల్లి గ్రామంలో హైకోర్టు నుండి వెయ్యి ఎకరాలకు మినహాయింపు తీసుకొచ్చారు. అందులో మీరు వేసిన నివేదికలు మీరు ప్రస్తావించిన జహహిరి కమిటీ రిపోర్ట్ అన్ని అబద్దలు తప్పుడు వివరాలు కోర్టుకు అందించి ఓటును తప్పుదోవ పట్టించి దాదాపు రూ. కోట్లు వసూలు చేసి రూ. కోట్లు దోచుకున్నారు. ఈ కుంభకోణం ఉన్న రాజులు రావులు తేలాలి. ఈ కుంభకోణంలో జరిగిన లావాదేవిలపై పూర్తి విచారణ సెట్టింగ్ జడ్జితో జరిపించాలి... అరవింద కుమార్ ఐఎస్ ఆఫీసర్ ఏలా విచారణ జరిపారు. తెలవాలి.. మీరు నీతిమంతులు అయితే ఇద్దరం విచారణ కోరుకుందాం...! ప్రజా కోర్టు ముందు హాజరుకు నేను సిద్దంగా ఉన్న సిట్టింగ్ జడ్జి విచారణ ఎదురుకోవడానికి కూడా సిద్దమైన సవాలు విసిరారు.

## కంటిపరీక్షలు చెయించుకోవాలి

### జిల్లా వైద్యాధికారి హరిష్‌రాజ్



**మహబూబాబాద్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చెసుకోవాలని జిల్లా వైద్యాధికారి హరిష్‌రాజు అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని రజకభవనంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరు కంటి పరీక్షలు చెయించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అంబరిష, అబ్బుల్, రాహుఫ్, సుబ్బలక్ష్మి, రుకముద్దిన్, కెబి రాజు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

# శక్తి కేంద్రాలతోనే పార్టీ శక్తివంతంగా ఎదుగుతుంది

**బిజెపికి ప్రధాన సైనిక బలగాలే ఈ శక్తి కేంద్రాలు**

**దేశ యువత నరేంద్ర మోదీ పాలన కోరుకుంటుంది**

**గల్లీ నుండి ఢిల్లీ వరకు పార్టీ సిధాంతాలకు లోబడి ఉండాలి**

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్.మరళీధర్ గౌడ్**




**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 10:** భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు నియోజక వర్గంలో ఢెబ్బై ఒక శక్తి కేంద్రాల సభలను వరంగల్ తూర్పు అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా.మరళీధర్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో 11వేల శక్తి కేంద్రాలతో భహిరంగ సభలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలతో భాధ్యతగా నిర్వహించాలని అన్నారు. శక్తి కేంద్రాల ప్రధాన లక్ష్యం కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలుపుతూ ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి శక్తి కేంద్రాలే కీలకమని పార్టీకి ప్రజలకు వారధులే మీరని పార్టీ ప్రధాన సైనిక బలగాలే శక్తి కేంద్రాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లలో మహిళలకోసం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు, బాలింతలకు వైద్యం, రైతులకు ఎరువులు పనిముట్లు, యువతకు ఉద్యోగ అవకాశాలు, పేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఆయుశ్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల వరకు 167 రకాల ఉచిత వైద్య సేవలు, భారతదేంలో మెట్ట మొదటి సారిగా జి 20 దేశాలకు నాయకత్వ వహించే ఘనత రావడం గర్వించే విషయమని, స్టార్టప్ ఇండియా యోజన ద్వారా అనతి కాలంలోనే భారతదేశం అతి పెద్ద ఐటి హబ్‌గా ప్రపంచ దేశంలో మూడవ స్థానం సంపాదించు కోవడం ఇలాంటి ఘనతలు దేశ ప్రధాని ఖాతాలో ఎన్నో ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత నేటి వరకు ఒక లక్ష నాలుగు వేల కోట్లతో జాతీయ రహదారుల నిర్మానం జరిగిందని, రామగుండంలో ఎన్.టి.పి.సి ద్వారా నాలుగు వేల మెగావాట్ల అదనపు విధ్యుత్ కేంద్రం ఏర్పాటు, మూడు వేల ఉద్యోగాలు కల్పించే పిరియాడిక్ ఓవర్ హాలింగ్ వర్క్‌షాప్ నిర్మానం ప్రారంభం చేయడం, మేక్ ఇన్ ఇండియా యోజన ద్వారా విదేశీ పెట్టుబడులకు ఉత్పత్తులకు భారత దేశం కేంద్రగా మారడం వందే భారత్ రైలు, గరీబ్ కళ్యాన్ అన్న యోజన ఇలా ఎన్నో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ సథకాలు అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వంగాల సమ్మిరెడ్డి, ఆకారపు మోహన్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, అచ్చ విద్యాసాగర్, వన్నాల వెంకట రమణ, ఎరుకుల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్, బాకం హరిశంకర్, ఆడెపు వెంకటేశ్వర్లు, భైరి శ్యాం సుందర్, సముద్రాల పరమేశ్వర్, గోకె వెంకటేశ్వర్లు, కొత్తపెల్లి రాజేశ్, ఆకుల మహేశ్, ఒంటెల ప్రసాద్ నియోజక వర్గ పదాధికారులు, శక్తి ఇంచార్జీలు, డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయ ఒగ్గు పూజారి మృతి

**ఐనవోలు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త**

ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఒగ్గు పూజారి మజ్జిగ వెంకటనర్సయ్య(65)గురువారం రాత్రి మృతి చెందాడు.ఎస్సై గుగులోతు వెంకన్న తెలిపిన కథనం ప్రకారం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మజ్జిగ వెంకటనర్సయ్య(65)గురువారం రాత్రి 7గంటల సమయంలో ఆలయం ఉత్తరం వైపు ఉన్న ప్రహరి ఇనుప గ్రిల్‌ను పట్టుకొని హఠాత్తుగా కిందపడిపోయాడు.కొద్ది దూరంలో ఉన్న సహచర ఒగ్గు పూజారులు గమనించి పరుగెత్తుకొని వచ్చి ఆయనను లేపే ప్రయత్నం చేయగా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.వెంటనే వారు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.విద్యుత్‌ఘాతంతో వెంకటనర్సయ్య మృతి చెందినట్లు మృతుడి కుమారుడు మజ్జిగ జైపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకొని శవపంచానామ నిర్వహి ంచి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప ్పగించారు.మృతుడు ప్రహరి ఇనుపగ్రిల్ పట్టుకొని కిందపడింది పక్కన ఉన్న సీసీ కెమెరా పుటేజిలో నమోదు అయింది.విద్యుత్‌ఘాతంతో మృతి చెందినట్లేతే మృతుడు కిందపడిన అదే చోట ప్రహరి గ్రిల్ పైనుంచి సహచర ఒగ్గు పూజారులు సైతం దాటిన విద్యుత్‌ఘాతం రాకపోవడంతో గుండెపోటుతో మృతి చెందాడా లేక



విద్యుత్‌ఘాతంతో మృతి చెందాడా అనేది పోస్ట్‌మార్టం నివేదిక ద్వారా తెలుస్తుందని ఎస్సై తెలిపారు.

**పరామర్శించిన ఎమ్మెల్యే,డిసిసిబి చైర్మన్...**

మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్,డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు పరామర్శించారు. మృతుడి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు.మృతికి గల కారణాలను మండల రైబస కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. పరామర్శలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పోడు సాగుచేస్తున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలి

**-తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీయం ధర్నా**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** పోడు భూమి సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతుకు పట్టాలు అందించాలని సీపీయం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్సా చిలకమ్మ, సరియం రాజమ్మలు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలోని 22 గ్రామపంచాయతీల పరిధిలో పోడు సాగుచేసుకుంటున్న రైతులందరికి పట్టాలు ఇవ్వాలని ఎన్నో సంవత్సరాలుగా భూమినే నమ్ముకుని బ్రతుకుతున్న, ధరఖాస్తులు పెట్టుకున్న ప్రతి రైతుకు పట్టాలు అందించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని వారు గుర్తుచేశారు. ఫారెస్టు, పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు మిడియం జయమ్మ, పూనెం కనకదుర్గ, పెసా కమిటీ చైర్మన్ పున్నం వెంకటేశ్వర్లు, పూసం వెంకన్నబాబు, తుర్రం సుబ్బారావు, సోయం భూపతి, కారం కామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తూరుబాక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. తూరుబాక గ్రామపంచాయతీలోని అంబేద్కర్ కాలనీ ఎంపీపీఎస్ పాఠశాల యందు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు డాక్టర్ గాయత్రి, సూపర్‌వైజర్ రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి రవి, పలువురు ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.






# వరంగల్ ఎసిపిగా భాధ్యతలు చేపట్టిన బోనాల కిషన్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఫిబ్రవరి 10:** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బదిలీల్లో భాగంగా వరంగల్ నూతన ఎసిపిగా బోనాల కిషన్‌ను నియుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బోనాల కిషన్ గతంలో ఉమ్మడి జిల్లాలో విదులు నిర్వహించడంతో పాటు ఉమ్మడి జిల్లా ప్రజలతో సత్సంభందాలు సరిస్థితులపై అవగాహన చేసుకోవడంలో సుపరిచితుడే. ఎసిపిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని పెండింగ్ పిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా రానున్న ఎన్నికల దృష్ట్యా ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు శాఖకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేల నడుచు కోవాలని అన్నారు. నగరంలో ప్రభుత్వ నిషేదిత గుట్కా తంబాకు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పధార్ధాలు ప్రభరిల్ల కుండా కట్టుదిట్టమైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, భూకబ్జా దారుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పిర్యాదు వచ్చిన వెంటనే సమగ్రా ఇచారణ చేసి నిందితులపై కేసులు నమోదు చేసి భాదితులకు న్యాయం చేయాలని సూచించారు. సంబందిత పోలీస్ స్టేషన్ ఎస్‌ఎచ్‌వోలతో పాటు అదనపు కమీషనర్‌లతో ఎప్పటి కప్పుడు సమావేశాలు నిర్వహించి లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ క్రైం అన్ని విభాగాల్లో చర్యలు జరిపి నేర నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఆత్మీయ మిత్రునికి చిరు సత్కారం

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 10:** మండల కేంద్రానికి చెందిన కందుకూరి సంజీవ ఇటీవల జరిగిన ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో ఈసీ మెంబర్‌గా ఎన్నికైన సంధర్భంగా మండల సహచర పాత్రికేయ మిత్రులు సీనియర్ జర్నలిస్టు ఎలుక రాజు సదానందం అధ్యక్షతన ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో తనదైన శైలిలో కాకుండా అందరికి అందుబాటులో అందరికి అనుకూలంగా మసులుకోవడం ఆయనకే చెల్లుతుందని అన్నారు. వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో ఈసీ మెంబర్‌గా ఎన్నిక కావడం గర్వకారనంగా ఉందని సాటి జర్నలిస్టు మిత్రులకు బేధాభిప్రాయం లేకుండా మండల జర్నలిస్టు సంఘం అభివృద్ధికి, ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిచదానికి మందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు రాజేందర్, గొల్లె రవిందర్, నదునూరి బాబు, సందెల కిశోర్, తాళ్లపల్లి కుమార్, కాందారి అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా కాళేశ్వరం ప్రాజెక్టు..!

**- ద్రాపాన్ని దోచుకుంటున్న కేసీఆర్ - కేసీఆర్ కుటుంబానికి మాత్రమే బంగారు తెలంగాణ -బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షన్నరకోట్లు కేటాయించి కేసీఆర్ కమీషన్ల ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును తన ఖజానా నింపుకున్నాడని, ఆ ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం అయ్యిందని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆరోపించారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలపరిధిలోని శివునిపల్లి గ్రామంలోని వివేకానంద విగ్రహం వద్ద శివునిపల్లి శకినతకేంద్రం ఇన్‌చార్జి బూర్ల విష్ణు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ప్రదీప్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబానికి మాత్రమే అయినయని, సీఎం కేసీఆర్ అమలు కాని హామీలనిస్తూ ఎనిమిదేళ్లుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తు పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షన్నరకోట్లు కేటాయించి కేసీఆర్ కమీషన్ల ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును తన ఖజానా నింపుకున్నాడని, ఆ ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందన్నారు. కూట్లే రాయితీయనోడు ఏట్లో రాయితీసినట్లుగా రాష్ట్రంలోని ప్రజలు, నిరుద్యోగుల సమస్యలు తీర్చలేని కేసీఆర్ రాష్ట్ర ప్రజల డబ్బును దోచి టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి దేశాన్ని ఉద్ధరిస్తానని అనడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలకు కేంద్రం నిధులు పంపిస్తుందని వాటిని కూడా జీపీలకు అందకుండా కేసీఆర్ కుట్రలు చేస్తు న్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. రేషన్‌బియ్యం ఇస్తుందని, మరుగుదొడ్ల నిర్మాణానికి, నర్స రీలకు, డంపింగ్‌యార్డులకు నిధులు పంపిస్తుంది బీజేపీ ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర ప్రజల సొమ్మును కేసీఆర్ దోచుకుంటు తన ఎమ్మెల్యేల నుకూడా దోచుకోమని ప్రోత్సహిస్తున్నాడని ఆరోపించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే సర్పంచ్ అయిన తన తమ్మునికి



దళితబంధు ఇవ్వడం దారుణమనానరు. మోదీ వల్లనే దేశరక్షణ ఉంటుందని అందుకే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈనెల 25లోపు 83శక్తికేంద్రాలలో ఇన్‌చార్జిలు మీటింగ్‌లు ఏర్పాటు చేసి కేసీఆర్ బండారం బయటపెట్టి బీజేపీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు రడపాక పవన్, పాలకొ వట్టెపల్లి శ్రీనివాస్, ప్రభారి వేముల అశోక్, కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, ఇనుగాల యుగేందర్‌రెడ్డి, రాష్ట్రనాయకులు సుభాష్, బొక్క ప్రభాకర్, విజయరావు, యువమోర్చ జిల్లా నాయకులు పూండ్రు నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా యాత్ర




**పాలకుర్తి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశం శుక్రవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో నిర్వహించారు. ఈసమావేశం శక్తికేంద్రం ఇన్‌చార్జి దొంగరి మహేందర్ ఆధ్వర్యంలో జరగగా మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు హాజరై మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూం ఇండ్లు, దళితబంధు ఇస్తామని చెప్పి మోసగించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అలాగే రాష్ట్రంలో అమలయ్యే పథకాలు అత్యధికంగా కేంద్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడినడ, రమేష్, దామోదర్‌రెడినడ, పెద్దగాని సోమయ్య, నిరంజన్, రవికుమార్, పట్టణ అధ్యక్షులు సంపత్, సోమేశ్వర్, మహేష్, వెంకన్న, నజీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్‌ను కలిసి బీసీనాయకులు

**కొడకండ్ల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కేంద్ర కమ్యునికేషన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యూనియన్ మినిస్టర్ రవిశంకర్ ప్రసాద్‌ను ప్రముఖ బీసీ నాయకులు బొమ్మగాని విక్రమ్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో కలవడం జరిగింది. బీసీల కులగణన జనగణన విషయంపై పార్లమెంట్‌లో చర్చించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రవిశంకర్ ప్రసాద్ స్పందిస్తూ తగిన అధ్యయనం చేసి నిర్ణయం తీసుకునేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వినతిపత్రం అందించిన వారిలో పొడిశెట్టి వెంకన్న, తండా రమేష్, నక్క అశోక్‌యాదవ్, డి.నాగరాజు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో అవినీతి పాలనను తరిమికొట్టాలి

**- బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**

**బచ్చన్నపేట, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అవినీతి పాలనను తరిమి కొట్టాలని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడం లేదని బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపుమేరకు ప్రతి నియోజకవర్గంలో భాగంగా శుక్రవారం జనగామ నియోజకవర్గంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పోచన్నపేట గ్రామంలోకార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని అవినీతి పాలనను తరిమికొట్టాలని, ప్రజలకు ఇచినచన ఏ ఒక్కహామీని కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడం లేదని వారు విమర్శించారు. యువతను నిరుద్యోగ భృతిపేరిట మోసం చేస్తున్నారని, అధిక కరెంటు చార్జీలు ఏసీడీల పేరుతో ప్రజల వద్ద అధికంగా వసూలు చేస్తూ ప్రజలను బీఆర్ఎస్‌ప్రభుత్వం దోచుకుంటుంద న్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క సర్పంచ్‌కు కూడా నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకునే విధంగా వ్యవహరిస్తుంద న్నారు. జనగామ నియోజకవర్గం ఒక భూ బకా సురుని చేతిలో బంధీ అయినయందని, జనగా మలోని టీఆర్ఎస్‌నాయకులు అందరు కలిసి భూకబ్జాలు చేస్తు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. వెంటనే టీఆర్ఎస్ పాలనను గద్దె దించాలని లేకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం మొత్తం దోచుకుంటుందని అన్నారు.



బీజేపీ తీసుకొనుసతన్న ప్రతీ పథకాన్ని గ్రామ గ్రామాలలో పేద ప్రజలకు చేరవేస్తు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధికారంగా పనిచేయాలని ప్రతి కార్యకర్త వారు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బల్ల శ్రీనివాస్, కేపీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, బేజాడి బీరప్ప, అఫ్జల్, జూకంటి గణేష్, ఈర్ల నవీన్, ముక్కెర కరుణాకర్‌రెడ్డి, వెంకటేష్, నరేందర్‌రెడ్డి, బంగారు మహేష్, గద్దరాజు, మల్లారెడ్డి, జంజాల సురేష్, బోడ సతీష్, గద్ద శ్రీకాంత్, అచ్చయ్య, జూల మల్లేష్, కదునూరి పాండు, దుగ్యాని తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## సోమన్న ఆలయ సుందరీకరణ పనులు వెంటనే పూర్తిచేయాలి

**-అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్**



**పాలకుర్తి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** సోమన్న ఆలయం లోని సుందరీకరణ పను లను వెంటనే పూర్తి చేయాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల దేశాయ్ అన్నారు. శుక్రవారం శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉత్సవాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భక్తుల సౌకర్యార్థం సానిటేషన్, క్యూలైన్స్, వీధిలైట్లు, మరుగుదొడ్లు, అంతర్గత రోడ్లు, తాగునీరు, గార్డెనింగ్ ప్లాంటేషన్, అభివృద్ధి సుందరీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరలో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్టుల వారీగా విభజించుకోవాలని ఆయన అన్నారు. అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని, జాతరలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, డీపీవో వసంత ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.ఎనివాసరావు, ఈవో రజనీకుమారి, చైర్మన్ రామచంద్రయ్య శర్మ, సర్పంచ్ వి.యాకాంతరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లెం పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**లింగాలఘణపురం, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** స్నేహ యూత్ ఆధ్వర్యంలో మబ్బు క్రాంతికుమార్ అధ్యక్షతన శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కళ్లెం గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత మబ్బు పరుశరాం, లెక్చరర్ ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షులు మార్పు శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మన పాఠశాల పూర్వ విద్యార్థి మబ్బు పరుశరాం లెక్చరర్‌గా తాను చదువుకున్న పాఠశాలకు మేలు చేయాలని ఆలోచనతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇప్పుడు చదువుతున్న విద్యార్థులు కూడా బాగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో మబ్బు పరుశరాం మాట్లాడుతూ తాను చదివిన ఈ పాఠశాలకు ఈరోజు రావడం చాలా సంతోషకరంగా ఉందని, విద్యార్థులు అందరు బాగా చదివి పాఠశాల పేరును నిలబెట్టాలని, స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని బాగా చదవాలన్నారు. ఎవరైతే పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలుస్తారో వారికి ప్రోత్సహకంగా బహుమతులు ఇస్తామని, భవిషనయత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ రాష్ట్రనాయకులు మబ్బు కరుణాకర్, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, యూత్‌సభ్యులు శాద రాజు, కరుణాకర్, ప్రసాద్, అశోక్, నక్రిర్త మహేష్, కొండబోయిన మహేష్, అనిల్‌రాజు, క్రాంతి, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపు సంఘ కులస్థుల కృతజ్ఞతలు

*కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపు సంఘం జయశంకర్ భూపాలపల్లి ఉపాధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్, మున్నూరు కాపు సంఘం కాటారం మండల అధ్యక్షులు తోట కోటేశ్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శుక్రవారం వేర్వేరుగా ప్రకటించారు. మున్నూరు కాపుల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించాలని అసెంబ్లీలో మున్నూరు కాపు కులస్థుల కోసం గళం వినిపించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అన్నారు. మున్నూరు కాపు భవన నిర్మాణానికి స్తలం కేటాయించడంతో పాటు ప్రతి మున్నూరు కాపు విద్యార్థులకు, విద్యార్థినీలకు సరైన వసతులు కల్పించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారికి మున్నూరుకాపు కులస్తులందరి తరపసున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

*మల్హార్‌రావు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



జీవితంపై విరక్తి చెంది ఓకిరాణ వ్యాపారి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాధకరమైన సంఘటన మండలకేంద్రమైన తాడిచర్లలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. కుఉటంబ సభ్యులు, కొయ్యూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రామని రమేష్(38)అనే కిరాణ వ్యాపారి ఇటీవల వ్యాపారం పడిపోవడంతో కుటుంబ పోషణ బారమైంది. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుక్రవారం తెల్లవారు జామున పురుగుల మందు సేవించడంతో గమనించిన చుట్టు పక్కల ఉన్న వారు గమనించి చికిత్స కోసం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి బార్యతో పాటు నాలుగు సంవత్సరాల కూతురు ఉన్నట్లు తెలిపారు. మృతుని తండ్రి రామిని రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కుమరస్వామి తెలిపారు.

## తాడిచర్ల జిపి నూతన భవనానికి శంకుస్థాపన

*మల్హార్‌రావు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించినట్లుగా సర్పంచ్ సుంకరి సత్యనారాయణ తెలిపారు. నూతన భవన నిర్మాణం కోసం మండల పరిషత్ కార్యాలయం పక్కన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.20లక్షలతో భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వేద పండితులు కృష్ణమాచార్యలు, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, వార్డు సభ్యులు బండి స్వామి, ఆకుల సది, ఇందారపు సది, నాయకులు అక్కపాక సమ్మయ్య, గుమ్మడి రవి, కామ బాపు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మొక్కలను పరిశీలించిన అధికారులు

**-కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రత్యేకాధికారి**

**-చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలి**

**-లేని తీరుపై నూతన పిఆర్ యాక్ట్ ప్రకారం చర్యలు ఉంటాయని వెల్లడి**

*కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల ప్రత్యేకాధికారి డి.సంజీవరావు, యంపిడిఓ పెద్ది ఆంజనేయులుతో కలిసి కాటారం మండల పరిధిలోని మేడిపల్ల నుండి నస్తూర్‌పల్లి వరకు జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. మేడిపల్లిలో దాదాపు 30శాతం మొక్కలు నీల్లు లేక పోవడం వల్ల చనిపోయినట్లు, ట్రీ గార్డ్ లేక కలు మొక్కలు పెరిగి ఉన్నందున పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే చనిపోయిన మొక్కల స్థానంలో పెద్ద మొక్కలు నాటించి సాసర్‌లాగా చేయించాలని, అలాగే వారానికి ఒకసారి తప్పకుండా నీల్లు పట్టించాలని సూచించారు. లేని తీరుకు పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కొత్తపల్లి, బయ్యారం, మద్దులపల్లి, కాటారం, నస్తూర్‌పల్లి చివరి వరకు పరివీలించగా మదుద్లపల్లి, నస్తూర్‌పల్లిలో 10నుండి 15శాతం మేరకు చనిపోయి ఉన్నందున వాటి స్థానంలో కూడా కొత్త మొక్కలు నాటించాలని ప్రతి వారం రెండు సార్లు నీల్లు పట్టించాలని సూచించారు. వాచర్ లేకపోవడం ఇతర కారణాలు ఉంటే పైఅధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఏపిఓ ఎన్.వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ రవళి, పంచాయతీ కార్యదర్శులు షఫీర్ ఖాన్, రాకేష్, జ్యోత్స్న, రజిత, సురేష్ తదితరులు ఉన్నారు.

# పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

**యశోధాలో చికిత్స పొందుతున్న వ్యక్తిని**

**-పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర**

*గణపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

గణపురం మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన ఆశాడవు సురేందర్ యశోధ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం యశోధ హాస్పటల్‌కి చేరుకొని సురేందర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ ఎమ్మెల్యే గండ్ర వెంట గణపురం మండల పార్టీ అధ్యక్షులు పోలుసాని లక్ష్మీనరసింహారావు, గణపురం పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కొండాపూర్ ఎంపిటిసి సభ్యులు మంద అశోక్‌రెడ్డి, హఫీజ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వ్వాడి కేంద్రం ప్రారంభం

*మొగుళ్ళపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని పిడిసిల్ల గ్రామంలో నీతిఅయోగ్ నిధులతో నిర్మించిన అంగన్‌వ్వాడీ సెంటర్‌ను శుక్రవారం సర్పంచ్ నైనకంటి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి యారా సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి జోరుక సదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దండ వెంకటేశ్వర రెడ్డి, వార్డు మెంబర్స్ కట్కూరి అయిలయ్య, బొద్దిరెడ్డి జయపాల్‌రెడ్డి, మాదం సురేష్, లకుం సరోజన కట్కూరి లావణ్య అంగన్‌వ్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



## పిఎసిఎస్ ఛైర్మన్ పరామర్శ

*మొగుళ్ళపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన హమాలి సంఘము అధ్యక్షుడు దొమ్మాటి రవి తల్లి మృతి చెందగా వారిని కుటుంబ సభ్యులను పిఎసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగ రావు పరామర్శించిన వారికి ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట ఉపసర్పంచ్ పడిదెల సరోజన బాపురావు, సొసైటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి : జిఎస్ఆర్

**-మండలానికి చేరిన జోడోయాత్ర**

**-కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై మండిపాటు**

*చిట్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనలో చిక్కుకుందని ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని టిపిసిసి కార్యవర్గ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జీ గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. జిఎస్ఆర్ హాథ్ సే హద్ జూడో పాదయాత్ర శుక్రవారం మండలంలోని దూతపల్లికి చేరింది. అక్కడినుండి పాసిగడ్డ తండా, ఒడితల కొత్తపేట మీదుగా సాగింది. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలతో గ్రామాల్లో సాగిన పాదయాత్రను ఉద్దేశించి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు నిత్యవసర వస్తువుల ధరలను పెంచి సామాన్యుడి పై పెనబారం మోపాయని ఆవేదన వ్యక్తం దేశ సంపదలను కార్పోరేట్ వారికి అప్పగించి దుర్భర పాలనను కేంద్ర కొనసాగిస్తుందని ఆరోపించారు. ఆదాని, అంబానీలకు కొమ్ముకాస్తున్న కేంద్రానికి వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎం కేసిఆర్ అనాలోచిత చర్యల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని నెలసరి వేతనాల ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రం చేరుతుందని అనా ్నరు. రాచరిక పాలన కోనసాగిస్తున్న సీఎం కెసిఆర్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీ అభివృద్ధి కోసం విజ్ఞప్తి చేశారు. అయన వెంట జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, మహిళ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి మండల అధ్యక్షుడు తిరుపతి సీనియర్ నాయకులు చిలుకల రాజ కొమురయ్య, ముకిరాల మధు వంశీకృష్ణ ప్రధాన కార్యదర్శి కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, శ్రీనివాస్ నాయక్, మూల శంకర్ గౌడ్, ఎంపిటిసి డబ్బేట అనిల్, సర్పంచ్ సాంబలక్ష్మి జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వండి : సీపీయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : సీపీయం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అర్యలక్ష్మర్ పాషాకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. 2021లో పోడు భూముల సర్వే చేసిన వారికి పట్టాలు ఇవ్వాలని, ఫారెస్టు అధికారులు బలవంతంగా పోడు రైతులు దగ్గర నుండి లాక్కున్న భూములను సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా అర్హత కలిగిన నిరుపేదలకు స్థలం లేని వారికి డబుల్‌బెడ్‌రూం కట్టించి ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలని ఇంకా తదితర



డిమాండ్‌లను ఆ వినతిపత్రంలో కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, బర్ల తిరుపతయ్య, నిమ్మల అప్పారావు, మిరియాల ఈశ్వరమ్మ, గన్నారి సాయిబు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుచేస్తున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలి

## -తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీయం ధర్నా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పోడు భూమి సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతుకు పట్టాలు అందించాలని సీపీయం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్సా చిలకమ్మ, సరియం రాజమ్మలు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలోని 22 గ్రామపంచాయతీల పరిధిలో పోడు సాగుచేసుకుంటున్న రైతులందరికి పట్టాలు ఇవ్వాలని ఎన్నో సంవత్సరాలుగా భూమినే నమ్ముకుని బ్రతుకుతున్న, ధరఖాస్తులు




పెట్టుకున్న ప్రతి రైతుకు పట్టాలు అందించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని వారు గుర్తుచేశారు. ఫారెస్టు, పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు మిడియం జయమ్మ, పూనెం కనకదుర్గ, పెసా కమిటీ చైర్మన్ పున్నం వెంకటేశ్వర్లు, పూసం వెంకన్నబాబు, తుర్రం సుబ్బారావు, సోయం భూపతి, కారం కామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తూరుబాక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. తూరుబాక గ్రామపంచాయతీలోని అంబేద్కర్ కాలనీ ఎంపీపీఎస్ పాఠశాల యందు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు డాక్టర్ గాయత్రి, సూపర్‌వైజర్ రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి రవి, పలువురు ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వేర్వేరు ఘటనల్లో రెండు చోట్ల అగ్నిప్రమాదం

## -సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం

చర్ల ప్రభాతవార్త: చర్ల మండలంలో శనివారం ఉప్పరిగూడెం దానవాయిపేట గ్రామాల్లో రెండు చోట్ల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.8 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది. ఉప్పరిగూడెం గ్రామంలో ఇర్పా ప్రశాంత్ ఇంట్లో





అర్ధరాత్రి విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతయ్యాయి. ఇంట్లో 50 బస్తాల ధాన్యం బంగారం రూ.లక్ష ఇతర సామాగ్రి కాలిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న ముఖ్యమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రయత్నించగా ప్రశాంత్‌కి చేతికి సైతం గాయాం అవ్వడంతో ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. ప్రమాద విషయం తెలుసుకున్న సమీప గ్రామస్తులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికి ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. మరో ఘటనలో దానవాయిపేట గ్రామానికి చెందిన మడకం జోగయ్య అనే రైతు తన పొలంలో పత్తిపంట సాగు చేశారు. చేతికి అందిన పత్తి సుమారు పది బస్తాలు పొలలో భద్రపరిచాడు. ఉదయం వచ్చి చూసేసరికి పూర్తిగా పత్తి కాలిపోయింది. ఈ ఘటన ఎలా జరిగిందో అర్థం కాలేదని రైతు వాపోయాడు. సుమారు రూ.60వేల పంట కాలి బూడిద కావడంతో రైతు కన్నీటి పర్వతం అయ్యాడు.

# మట్టిలారీ సీజ్

పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త: మండలంలోని రాజాపురం గ్రామ శివారు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీని పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్ శుక్రవారం తెల్లవారు జామున కిన్నెరసాని ప్రాంతంలో సీజ్ చేశారు. లారీని స్టేషన్‌కు తరలించారు. చర్యల నిమిత్తం తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

# త్రివేణి విద్యార్థులను అభినందించిన జిల్లా జడ్జీ శ్రీనివాసరావు

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



ట్రూ ఇంజనీర్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఒలంపియాడ్ పరీక్షల్లో త్రివేణి విద్యార్థులు జిల్లా స్థాయిలో విజయం సాధించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటుగా మెమోంట్‌లను జిల్లా జడ్జీ శ్రీనివాసరావు శ/క్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను అందుకోవాలని, కష్టించి పనిచేయడం మాత్రమే విజయానికి దారి అని అన్నారు. ఈ సందర్బంగా డిస్ట్రిక్ట్ లీగలన సర్వీస్ అథార్టీ సెక్రటరీ, సీనియర్ సీవిల్ జడ్జీ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, పానెల్ అడ్వకేట్ ఇమ్మడి లక్ష్మీనారాయణ, ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ డైరెక్టర్ ఏ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ డా౹7 గొల్లపూడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డా.తెల్లం వెంకట్రావుకు పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్సలు చేయించుకుని భద్రాచలంలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావును పలువురు నాయకులు శుక్రవారం పరామర్శించారు. డా.వెంకట్రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో సీపీఐ నాయకుడు కుంజా శ్రీనివాసరావు, ఆకుల కృష్ణార్జునరావు, ముక్కెర రాంబాబు, ఎగ్గడి ప్రభాకర్, ఎగ్గడి నర్సింహారావు, ఆకుల లక్ష్మీపతిరావు, ఉన్నారు.

# రాజ్‌కుమార్‌ను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

## -మావోయిస్టు ఆజాద్ పేరిట లేఖ విడుదల

చర్ల, ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పోలీసులు అదుపులోకి తీసుకున్న మావోయిస్టు పార్టీ సభ్యుడు రాజ్‌కుమార్‌ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరిసీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట శుక్రవారం మండలంలో లేఖలు దర్శనమిచ్చాయి. పార్టీ కార్యకలాపాలలో భాగంగా వెంకటాపురం గ్రామానికి వెళ్ళగా గురువారం రాత్రి అక్కడ ఎటపాక పోలీసులు అరెస్టు చేశారని, రాజ్‌కుమార్‌ను ఆయనతో పాటు అరెస్టు చేసిన మరికొందరు గ్రామస్తులను తక్షణమే కోర్టులో హాజరు పరచాలని ఆ లేఖ ద్వారా కోరారు.

# నోరుఅదుపులోపెట్టుకుని మాట్లాడండి

- కవితమ్మ సైనికులు దాడి చేస్తే తట్టుకోలేరు-కాంగ్రెస్ నేతలను హెచ్చరించిన బిఆర్ఎస్

ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్

కాంగ్రెస్ నాయకులు మాట్లాడేటప్పుడు నిజాలు తులుసుకుని మాట్లాడాలి నోరు ఉందిగదా అని ఏదిపడితే అది మాట్లాడుతామంటే బిఆర్ఎస్ కార్యకర్తలు చేతులు ముడుచని కూర్చోరని కవితమ్మ సైనికులంగా తాము దాడి చేస్తే తట్టుకోలేరని ఇప్పట్టికైనా పద్దతి మార్చుకోవాలని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యంపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కనీస పరిజ్ఞానం లేకుండా బెల్లయ్యనాయక్ బలరాంనాయక్‌లు మాట్లాడారని 524పర్వే నెంబరులోఉన్న భూమిని కొని ఇండ్లు కట్టారని దీనికి నాటి కాంగ్రెస్ మున్సిపల్ పాలకవర్గం అనుమతి ఇస్తేనే నిర్మించారని కాని సర్వేనెంబరు 221లో ఉన్నట్లుగా తప్పుడు ప్రచారంచేశారని ఏ భూమి ఏ సర్వే నెంబరులో ఉందో తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. పజలమద్యఉంటూ ప్రజాదరణ పొందు తున్న గిరిజన మహిళ ఏకైక యంపి ని ప్రోత్సహించాల్సింది పోయి అవమాన పర్చే విదంగా మాట్లాడం ఏమిటని ప్రశ్నించారు. నాడు యంపి టికెట్ కోసం కాళ్లుపట్టుకుంది నిజంకాదా ఒకసారి గతాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఏలాంటి అవగహనలేకుండా మాట్లాడుతున్నాడని ప్రజలు చీకొడుతున్నారని తప్పుడు మాటలు మాట్లాడితే నాలుకలు కోస్తామన్నారు. విచారణకు



తాము సిద్దంగా ఉన్నామని స్పష్టంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఅర్ఎస్ నాయకులు పర్కాలశ్రీనివాస్‌రెడ్డి, కె. ఎస్. ఎన్. రెడ్డి, రావుల రవిచందర్‌రెడ్డి, ముత్యం వెంకన్న, భూక్యాప్రవీణ్, నల్లాని నవీన్‌రావు, బోడ పృథ్వీరాజ్, బోడలక్ష్మన్, పొన్నాల యుగేందదర్, జిల్లా కోప్షన్ సభ్యులు మహబూబ్ పాష, ఎడ్లవేణు, టిఅర్ఎస్‌వి నాయకుడు గుగులోత్ రవి నాయక్, వార్డు కౌన్సిర్ బానోత్ హరిసింగ్, మానాది రాజేష్,, బానోత్‌రాము, గుర్రాల సురేష్, మైనార్టీ నాయుకులు షకీల్ తదితరులు ఉన్నారు.

## రెడ్యాపై ఆరోపణలు చెస్తే సూర్యునిపై ఉమ్మేసినట్లే

డోర్నకల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:

ఇటీవల హాథ్ సె హాథ్ యాత్ర పేరుతో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి డి ఎస్ రెడ్యానాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు చెయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపిపి డి ఎస్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రెడ్యానాయక్ కుటుంబ సభ్యులు అక్రమవ్యాపారాలు చెస్తూ అక్రమ సంపదను కుడబెట్టుకున్నారని నిరూపిస్తే రాజీనామలు చెస్తామని ఒకవేళ నిరూపిపంచకపోతే రేవంత్‌రెడ్డి ముక్కునెలకు రాయాలని అన్నారు. సర్పంచ్‌స్థాయి నుండి సమితి అధ్యక్షులుగా, ఆరుసార్లు ఎమ్మెల్యేగా ప్రజల దీవెనలతో ఎన్నికవుతూ నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో



ఉంటూ మచ్చలేని రెడ్యానాయక్‌పై చిల్లర ఆరోపణలు చెయడం సహించం అన్నారు. కాంగ్రెస్‌పార్టీలోనే నీకు వ్యతిరేకంగా నాయకులు ఉన్నారన్న సంగతి మర్చిపోయావా అని అంతేగాకుండా ఎంపి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవితపై చేసిన ఆరోపణలను కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, జెడ్పీటీసీ కమలరామనాథం, సొసైటి చైర్మన్‌బిక్షంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్, రాంబాబు, మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, వైస్ చైర్మన్ కెశబోయిన కోటిలింగం, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# రెవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ బీఆర్ఎస్

కురవి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:

ఇటీవల జిల్లాలో హాథ్ సె హాథ్ యాత్ర పేరుతో గత రెండు రోజుల క్రితం డోర్నకల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలల్లో పర్యటించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి అనుముల రెవంత్‌రేడ్డి బిఆర్ఎస్ నేతలు, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఎంపి మాలోతు కవితపై చెసిన అనుచిత వ్యాక్యలను తీవ్రంగా కండిస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తొట లాలయ్య, దొడ్డ గోవర్ధన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత నలబై సంవత్సరాల నుండి సర్పంచ్‌గా, సమితి అధ్యక్షునిగా, 6సార్లు ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నాయకుడు రెడ్యానాయక్‌ని మిల్లర్ల వద్ద కమీషన్లు, ఇసుక దందాలకు పాల్పడి హైద్రాబాద్‌లో ఐదు ఎకరాల భూమిని కొన్నాడని అనడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఓటుకు నోటు కేసు ద్వారా రేవంత్‌రెడ్డి తానకు తానే రాజకీయ బ్రోకర్ అని నిరూపిం చుకున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు గుగులోతు రవి, ఎంపిటిసి భాస్కర్, దేవాలయ చైర్మన్ బాదావతు రామునాయక్, గుడిబోయిన రాంచంద్రయ్య, బాదావతు రాజునాయక్, కొనతం విజయ్, బెడద వీరన్న, సంగెం భరత్, పెద్దబోయిన శ్రీశైలం, బానోత్ రమేష్, తేజావత్ అమ్మి, కరుణాకర్, రమేష్, మధు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి వాటా తోడ్పాటు



మహబూబాబాద్‌రూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి ఒక్కరు తమకు తొచిన సహాయ సహకారాలు విద్యార్థుల చదువులకు అందించినట్లైతే వారికి ఎంతో భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు కల్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం పౌష్టిక ఆహారాన్ని వాటా కమిటీ ఆధ్వర్యంలో సుమారు రూ. ఇరువైవేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. వాటా వ్యవస్థకుడు వంశిరెడ్డి, ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మిత్రులు వంగ శశికుమార్‌రెడ్డి, మారం మధుకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ సాహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు డి. వెంకన్న, బలాష్టి రమేష్, సదానందం, ఎస్. కవిత, జనార్ధన్, బలాజి, యుగేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవార్డులకు దరఖాస్తులు చెసుకోవాలి

మహబూబాబాద్(నెహ్రూ సెంటర్), ఫిబ్రవరి10, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక, ఆర్ధిక, సాధికారత రంగాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు రాష్ట్రస్థాయి అవార్డులను ప్రదానం చెయనున్నట్లు జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి పూల నర్మద శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. ఆసక్తిగల మహిళలు ఆన్‌లైన్ ద్వారా, మహిళ శిశుసంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ నెల 20తేదీ లోపు చెసుకోవాలని సూచించారు.

## దూరపుచూపు వారికి కంటి అద్దాల పంపిణీ

**మహబూబాబాద్‌రూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన కంటివెలుగు కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించిన దూరపు చూపు ఉన్నవారికి శుక్రవారం కంబాలపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సర్పంచ్ సంద వీరన్న, వైద్యులు సుదీర్‌నాయక్ కంటి అద్దాలను పంపిణీ చెశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణు, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

మహబూబాబాద్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సును ఈ నెల 13న మధ్యాహ్నం ఒంటిగంటకు జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో టిఎస్ఎన్‌పిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని పౌరసంబందాల శాఖ జిల్లా అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఒక ప్రకటన వెలువడింది. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని సూచించారు.

## ఎర్రబెల్లిని విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదు



తొర్రూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి పరిచి జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావును విమర్శించేస్థాయి రేవంత్‌రెడ్డికి లేదని తొర్రూరు ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జిల్లాపరిషత్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగలంపల్లి రాంచంద్రయ్యలు విమర్శించారు. హాథ్ సె హాథ్ యాత్రలో భాగంగా రేవంత్‌రెడ్డి మంత్రి ఎర్రబెల్లిపై చెసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓటమి ఎరుగని ఎర్రబెల్లిని రేవంత్‌రెడ్డి దుర్భషలాడడం సిగ్గుచెటన్నారు. 70సంవత్సరాల్లో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని కేవలం ఎనిమిది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్ని యాత్రలు చేసినా చివరకు గెలిచేది బిఆర్ఎస్‌పార్టీనే అని ధీమా వ్యక్తం చెశారు. ఈ సమావేశంలో నాయకులు రామిని శ్రీనివాస్, నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, జీనుగ సురేందర్‌రెడ్డి, గుగులోత్ శంకర్, జలీల్, నర్సయ్య, అంకుష్, కొమురయ్య, బాలకృష్ణ, సంపత్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## మున్నేరువాగు ప్రక్కన గుర్తుతెలియని మృతదేహం

డోర్నకల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:

గుర్తు తెలియని మృతదేహం మండల శివారు ప్రాంతంలోని మున్నేరువాగు ప్రక్కన శివాలయం వెనుకభాగంలో లభించిందని సిఐ వెంకటరత్నం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చెరుకొని పరిశీలించగా గుర్తు తెలియని మృతదేహం పూర్తిగా కుల్లిపోయి ఉండగా ఎరువుకలర్ టీషర్ట్, నలుపురంగు అండర్‌వెర్, కుడిచెతికి దారం, ప్లాస్టిక్‌బ్యాండు, కుడికాలుకు దారం, ప్రక్కనే నలుపురంగు లోయర్ ఉందని ఈ సమాచారం తెలిసిన వారు ఉంటే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆ ప్రకటనలో తెలిపారు.



## ఎమ్మెల్యే రెడ్యా అభివృద్ధి కొరకే పార్టీ మారారు

మరిపెడ, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:

డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌పార్టీలో చెరారని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆమె మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ 45సంవత్సరాల రాజకీయ చరిత్రలో ప్రజలకు సెవచేశారే తప్పా భూకబ్జాలు, రేషన్‌దందా, బెల్లం వ్యాపారాలు చెయలేదన్నారు. నియోజవర్గ అభివృద్ధిని జీర్ణించుకోలేని రేవంత్‌రెడ్డి నిరాదారణ ఆరోపణలు చెయడం సరికాదన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, సొసైటి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, కుడితి మహేందర్‌రెడ్డి, వెంకన్న, కాలునాయక్, శ్రీనివాస్, రఘు, అశోక్‌రెడ్డి, జనార్ధన్, ముఖేష్, భరత్‌కుమార్, శ్రీనివాస్‌రావు, హరినాయక్, పద్మ, వెంకన్న, అనుష, లక్‌పతి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్సఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి

నెల్లికుదురు (ఇనుగుర్తి), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని చిన్నముప్పారం గ్రామంలోని తాళ్ళగడ్డ సమీపంలో అదనపు ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేయాలని శ్రీరామగిరి నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న విద్యుత్ అధికారులను కోరారు. శుక్రవారం ఈ మేరకు విద్యుత్ ఏఈ బార్గవికి రైతులతో కలిసి వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామంలో తాళ్ళగడ్డ సమీపంలో ట్రాన్స్ ఫార్మర్ ఉందని, దానికి ఓవర్ లోడ్ కారణంతో మోటర్లు కాలిపోతుండటంతో, అదనపు ట్రాన్స్ పార్మర్ కోసం డిడిలు తీశామన్నారు. మంజూరై స్థంబాలు నాటే సమయంలో ఓ రైతు తన భూమిలో స్థంబాలు నాటోద్దని ఫిర్యాదు చేశాడనే నెపంతో అధికారులు పనులు నిలిపివేశారన్నారు. కానీ ఫిర్యాదు చేసిన వ్యక్తి అక్కడ ఏలాంటి భూమిలేదని నేడు ఏఈకి వివరించినట్లు తెలిపారు. పిర్యాదు చేసిన భూమి సహాకారం సంఘంనకు చెందిందని అట్టి భూమిలోనుండి విద్యుత్ స్థంబాలు పొవడానికి సహాకారం సంఘం చైర్మెన్‌గా మాకు ఏలాంటి అభ్యంతరం లేదని తెలుపుతున్నామన్నారు. వెంటనే పనులు ప్రారంబించి రైతులను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వాసం వెంకన్న, బొల్లం వెంకటేశ్వర్లు, ఆది చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## క్రాఫ్‌లోన్ రెన్యువల్ గడువు పెంచాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

సహాకార బ్యాంక్‌లో తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకునేందుకుగాను కొద్ది రోజులు క్రాఫ్‌లోన్ రెన్యువల్ గడువు పెంచాలని నెల్లికుదురు సహాకార బ్యాంక్ డైరెక్టర్ జి మంగిలాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.... బ్యాంక్‌లో తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకోవడానికి ప్రస్తుతం పంటలకు పెట్టుబడి సీజన్ ఐనందున కొద్ది రోజులు గడువు ఇచ్చినట్లైయితే ఏలాంటి ఇబ్బంది లేకుండా రెన్యువల్ చేసుకోవడానికి రైతులు సుముకంగా ఉన్నారన్నారు. కానీ నేటితో 10 ఫిబ్రవరి, 2023తో గడువు ముగిసిందని బ్యాంక్ వారు తెలుపడంతో ఏమి చేయలేక చెల్లించే స్థితిలో రైతులు లేరన్నారు. ప్రభుత్వం ఈ విన్నపాన్ని పరిగణలోకి తీసుకుని గడువుపెంచాలని డిమాండ్ చేశారు.

## రుణాల రెన్యువల్ గడువు పెంచాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



సహాకార బ్యాంక్‌లో తీసుకున్న క్రాఫ్‌లోన్ రుణాల రెన్యువల్ గడువు పెంచాలని నెల్లికుదురు సహాకార బ్యాంక్ డైరెక్టర్ మంగిలాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ....ప్రస్తుతం రైతులు తమతమ పంటలకు పెట్టుబడి పెట్టుకునే సమయం ఐనందున ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, 10 ఫిబ్రవరి 2023తో క్రాఫ్‌లోన్ రెన్యువల్ గడువు ముగిసినట్లు అధికారులు చెప్పనందున, ఈ సమయాన్ని కొన్ని రోజులపాటు గడువుపెంచాలని అధికారులను కోరారు.

## గూడూరు హైస్కూల్‌లో స్వయంపాలన

గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



గూడూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా అవతారమెత్తి తరగతి గదుల్లో పాఠాలు భోధించారు. పాఠశాల హెచ్‌ఎంగా, డిఇఓగా, ఎమ్మీయఓ పాత్రలను సమర్థవంతంగా పోషించిన విద్యార్థులు ఉపాధ్యా యులను మెప్పించారు. ఈ సందర్భంగా పాఠ శాల హెచ్‌ఎం పొడెం కాంతారావు మాట్లాడుతూ విద్యార్థులో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి పాఠ్యాంశాల బోధనలో ఉపాధ్యాయులు అవలంబిస్తున్న నూతన విధానల గురించి తెలుసు కునేందుకు స్వయం పాలన దినోత్సవం ఎంతగానో ఉపయో గపడుతుందన్నారు. ఈ వేడుకలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. స్వయంపాలన దినోత్సవంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్ధేశనం చేసారు.

## చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### -భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ

నస్పూర్, ప్రభాతవార్త

చట్ట సభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని మహిళల రక్షణ కోసం మహిళా పోలీస్ స్టేషన్లో మండలానికి ఒకటి ఏర్పాటు చేయడంతో పాటు మహిళల కోసం ప్రత్యేక సమాఖ్య జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ అన్నారు. శుక్రవారం స్థానిక నర్సయ్య భవన్‌లో నస్పూర్ మండల భారత మహిళా సమాఖ్య మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు గడుస్తున్నా ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళలు తిరిగి ఇంటికి చేరే వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టు కోవాల్సిన పరి స్థితులు ఉన్నా యన్నారు. నిర్భ య లాంటి చట్టా లు వచ్చిన ప్ప టికి మహిళలపై వరకట్న వేధిం పులు, హత్యలు, అత్యాచారాలు ఆగడం లేదన్నా రు. ఇటీవల మంచిర్యాల ము న్సిపల్ కమీ షనర్ బాలకృష్ణ సతీమణి జ్యోతి ఆత్మహత్య ఇం దుకు నిదర్శనమని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నస్పూర్ మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షురాలుగా జంజర్ల ఉమా, ప్రధాన కార్యదర్శిగా అచ్చ విజయ, కోశాధికారిగా లింగం జమున, కౌన్సిలర్ సభ్యులుగా యాద లక్ష్మీ, మద్దె పద్మ, విజయ, కాదాస్ పద్మ, సమీరా, అచ్చ సుజాత, భాగ్యలక్ష్మీ, అంజలి, నిరోష, శైలజ, స్వప్న, అనూష, వైష్ణవిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోని, సహాయ కార్యదర్శులు బియ్యాల భవాని, పాల్గొన్నారు.

## కార్పొరేట్ రంగానికి ఊడిగం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

ఖిలావరంగల్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:



కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాయని యంసిపిఐ(యు) వరంగల్ నగర కార్యదర్శి గడ్డం నాగార్జున ఆరోపించారు. శుక్రవారం నాయకులతో కలసి తహశీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జనాభా దామాషాను విస్మరించి కార్పోరేట్, పెట్టుబడిదారి వర్గాల ప్రయోజనాలను బడ్జెట్ ఉందని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో సుంచు జగదీశ్వర్, మాలి ప్రభాకర్, గోరంటాల శరత్‌బాబు, నలువెల రవి, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## తల్లిని నరికి చంపిన కేసులో నిందితుల అరెస్టు

జనగామ, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :



ఆస్తి విషయంలో తల్లిని నరికి చంపిన కేసులో కుమారుడు, కోడలు ఇద్దరిని అరెస్టుచేసినట్లు డీసీపీ సీతారాం తెలిపారు. శుక్రవారం డీసీపీ సీతారాం ఆదేశాల మేరకు ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపారు. ఈసందర్భంగా డీసీపీ సీతారాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ మండలంలోని మరిగడి గ్రామానికిచెందిన కురాకుల మణెమ్మ(55) భర్త భర్తరాజయ్య పదిహేనేళ్ల క్రితం మృతిచెందగా కొడుకు కన్నప్ప, కుమార్తెలావణ్యను అప్పటి నుంచి పెంచి పెద్దచేసిందన్నారు. కాగా, వీరికి 12ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, ఐదేళ్ల క్రితం కన్నప్పకు జనగామకు చెందిన కళ్యాణితో వివాహం జరిగిందని తెలిపారు. ఏడాదిన్నర తరువాత లావణ్య భద్రాచలంలోని కొత్తగూడెంకు చెందిన సాయికుమార్‌తో వివాహం జరిగిందన్నారు. కాగా, వారి భార్యభర్తల మధ్య గొడవ జరుగుతున్నందున దసరా ముందునుంచి తల్లిగారి ఇంటివద్ద ఉంటున్నదని, భర్తతో గొడవల వల్ల తల్లిగారి ఇంటివద్దనే ఉండటం, తనకు పుట్టిన బాబుకు ఎలాంటి ఆర్థికపరమైన ఆధారం లేకపోవడంతో తనకు ఆర్థిక ఆధారంకోసం ఉన్న భూమిలో నాలుగు ఎకరాలు కొడుకుకు తెలువకుండా కుమార్తెకు మణెమ్మ రిజిస్ట్రేషన్ చేసింది. దీంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం సైతం గొడవ జరిగిందని, ఈ గొడవలో మణెమ్మ తలకు గాయాలు కాగా, పోలీస్‌స్టేషన్‌లో కేసుకూడా నమోదు అయ్యిందని తెలిపారు. నిందితుడు కన్నప్ప కేసు నమోదు అయ్యిందన్న విషయం తెలిసి చనిపోతానని బెదిరించి ఉరివేసుకోవడానికి ప్రయత్నించాడని, ఈసంఘటనపై ఆస్పత్రిలో చికిత్స కూడా తీసుకున్నాడన్నారు. ఆ తరువాత నిందితులు కన్నప్ప, అతని భార్య కళ్యాణి ఇద్దరు అత్తగారి ఇంటివద్దజనగామలో పడుకుని ఇంటికి వచ్చి తిరిగి భూమిని తనపేరుపై రిజిస్ట్రేషన్‌చేయాలని కోరగా తల్లి కొడుకుల మధ్య గురవారం ఉదయం మళ్లీ గొడవ జరిగింది. ఈక్రమంలో పథకం ప్రకారం వారి వెంట తెచ్చుకున్న కత్తితో కళ్యాణి తన భర్తను ప్రేరేపించడంతో నిందితుడు కత్తితో మణెమ్మ మెడపై నరికి హత్యచేశారు. ఈవిషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో మణెమ్మ కుమార్తె లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు కాగా, అనంతరం నిందితుడు జనగామ పోలీస్‌స్టేషన్లఓ లొంగిపోయాడు. శుక్రవారం ఉదయం నిందితురాలు కళ్యాణి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవడంతో వారిద్దరిని జ్యుడిషియల్ కస్టడికి పంపించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐలు జీనత్, రఘుపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన రెడ్డి సంఘం అధ్యక్షులు

మంగపేట ఫిబ్రవరి10, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన మహేష్-సంధ్య కుమార్తె ప్రియాంక వివాహం వైభవంగా జరిగింది. ఈవివాహానికి ములుగు జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు మాసిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం జరిగిన వివాహానికి రెడ్డి సంఘం నుండి పెద్ద ఎత్తున హాజరైనారు. నూతన వధూవరులు ప్రియాంక-వెంకట్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మార్పుల వెంకట్‌రెడ్డి, మార్పుల దయాకర్‌రెడ్డి, తుకుంట్ల మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తే తప్పా ..?

**కాంగ్రెస్‌నాయకులు ధ్వజం**

**గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాను ఎండగట్టడాన్ని జీర్ణించుకోలేని ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇష్టం వచ్చి నట్లుగా మాట్లాడుతున్నారని, ప్రభుత్వం అవల అబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిలదీయడం తప్పా అన్ని కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి ప్రశ్నించారు. గూడూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను చూసి బిఆర్ఎస్



భయపడుతున్నదన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసి కార్మికులకు, విఆర్ఎలకు అన్యాయం చేస్తున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో తమ మ్యానిఫెస్టోను పవిత్ర మత గ్రంథాలతో పోల్చి ఆ తర్వాత ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోలేని బిఆర్ ఎస్‌ను ప్రజల పక్షాన తమ అధినేత నిలదీస్తున్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రం పేరుతో ప్రజలను నమ్మించి ఓట్లేయించుకొని అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ఇప్పుడు తెలంగాణ నినాదాన్ని విస్మరించి బిఆర్ఎస్ పేరుతో దేశ ప్రధానిని కావాలని కలలు కంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో మానుకోట రాళ్ల దాడి సమయంలో శంకర్‌నాయక్ ఎక్కడున్నాడో చెప్పాలన్నారు. స్థానికేతరుడైన ఆయన నియోజకవర్గ సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నా రని ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని, పార్టీ నాయకులను ఉద్దేశించి నోటికొచ్చినట్లు మాట్లాడడం సరైంది కాదని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, పట్టణ అధ్యక్షుడు రసూల్, యాకయ్య, లక్ష్మణ్, బాలు, సురేందర్ పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా పంటలపై అవగాహన సదస్సు

**కొత్తగూడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల వారి ఆధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళిక క్రింద కొత్తగూడ మండలంలోని చెరువు ముందు తండా గ్రామపంచాయితీలోని దొరవారి వేంపల్లి గ్రామంలో శుక్రవారం ఏడ ఆధీనంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె మల్యాల కో ఆర్డినేటర్ డాక్టర్ మాలతి మాట్లాడుతూ వరి మరియు మొక్కజొన్న పంటల సాగులో పాటించవలసిన జాగ్రత్తలు మరియు మెళకువలు వివరించారు. వరిలో నేరుగా వెదజల్లు పద్ధతి, విత్తన శుద్ధి కాలి బాటల ప్రాముఖ్యత, మొక్కజొన్నలో విత్తన శుద్ధి, ట్రైకోడర్మా విరిడి వినియోగం పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం గురించి క్లుప్తంగా రైతులకు అర్థం అయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ జక్కుల ఉదయ్, ఉద్యాన శాస్త్రవేత్త రాంబాబు రైతులు పాల్గొన్నారు.



# గూడూరులో ఎన్ఆర్ఐల పెళ్లి సందడి

**గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

అమెరికాలో స్థిరపడ్డ మండలంలోని ఓ కుటుంబం తమ కూతురి వివాహాన్ని మాత్రం పుట్టిన గడ్డపైనే బంధువుల మధ్య అంగరంగ వైభవంగా జరిపించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. వధువు ఎన్ఆర్ఐ కాగా వరుడు అమెరికాకు చెందిన యువకుడు కావడం మరో ప్రత్యేకత. మండల వాసులను ఆకట్టుకున్న ఈ పెళ్లి సందడి వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాములుతండాకు చెందిన అంగోతు కమల, సుధాకర్‌లాల్‌ల కుటుంబం అమెరికాలోని న్యూయార్క్‌లో స్థిరపడింది. వారి చిన్న కూతురు సుమన్ అక్కడే ఉన్నత విద్యను



అభ్యసించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. తాను ఉద్యోగం చేసే చోటనే పరిచయమైన తోటి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బ్రాండన్ గ్రీన్‌బర్గ్‌తో ఆమె వివాహం పెద్దల నిర్ణయంతో నిశ్చయమైంది. తమ కూతురు వివాహం గూడూరులోనే నిర్వహించాలని కమల దంపతులు నిర్ణయించారు. ఈ క్రమంలో వారం రోజుల క్రితమే ఇక్కడికి చేరుకున్న కమల, సుధాకర్‌లాల్ కుటుంబం శుక్రవారం సుమన్, బ్రాండన్‌ల వివాహం ఘనంగా జరిపించారు. గూడూరుకు చెందిన పురోహితుడు వరదారాజాచార్యుల బృందం హిందూ సాంప్రదాయ రీతిలో వీరి వివాహతంతు నిర్వహించారు. మూడు ముళ్ల బంధంతో ఒక్కటైన సుమన్, బ్రాండన్ గ్రీన్‌బర్గ్‌లను వివాహ వేడుకకు వచ్చిన వారంతా ఆశీర్వదించారు. తన మేనకోడలి వివాహ వేడుకను గూడూరు సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ స్వయంగా పర్యవేక్షించారు.

# కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

**గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, నోటికొచ్చినట్లు ఏదిపడితే అది మాట్లాడితే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి అన్నారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న వైఖరి, ఉపయోగిస్తున్న భాష సరైందికాదన్నారు. ప్రగతిభవన్‌ను పేల్చేస్తామని మాట్లాడడం ఎంత వరకు సమంజసమన్నారు. రేవంత్‌రెడ్డి చరిత్ర అందిరికీ తెలుసన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కాంగ్రెస్‌వారీ కళ్లకు కనిపించకుండా పోయిందన్నారు. వారి పాలనలో అభివృద్ధి అంటే ఏమిటో తెలియదని అన్నారు. ఈ ఎనిమిదేళ్లలో మహబూబాబాద్ ప్రాంతం సాధించిన అభివృద్ధి గురించి తెలియని రేవంత్‌రెడ్డి ఈ ప్రాంతం గురించి మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. జరిగిన అభివృద్ధి గురించి ప్రజలే చెపుతారన్నారు. ఎమ్మెల్యే నాన్‌లోకల్ అంటూ కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్ముకొని ప్రజల కొరకే పనిచేసేది బిఆర్ ఎస్‌పార్టీ అని, మరోమారు కూడా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ సంపత్‌రావు, కార్యదర్శి నూకల సురేందర్, వైస్ఎంపిపి ఆరె వీరన్న, ఎంపిటిసి బోడ కిషన్, బానోతు నర్సింహ నాయక్, రామన్న నాయక్, కటార్ సింగ్, ఎల్లయ్య పాల్గొన్నారు.




## రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించాలి

**గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర నాయకుడు బద్దం మహిపాల్‌రెడ్డి అన్నారు. ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుండెంగ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని మాఫియాలకు తెలంగాణ రాష్ట్రం నిలయంగా మారిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుకు కేంద్రం కోట్లాది రుపాయల నిధులు ఇస్తున్నప్పటికీ కేంద్రం నుండి ఎలాంటి సాయం అందడంలేదని విష ప్రచారం చేస్తున్నారన్నారు. స్వార్ధపూరిత రాజకీయాలతో మనుగడ కొనసాగిస్తున్న బిఆర్ఎస్‌కు కెసిఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇందు కొరకు బిజెపి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు తమ పూర్తి మద్దతునివ్వాలని కోరారు. కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు కృషి చేస్తున్నదన్నారు. ఎప్పుడో మూతపడ్డ పరిశ్రమలను కూడా పునఃప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాంచందర్‌రావు, చెల్పూరి వెంకన్న, ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్, రాచకొండ కొమురయ్య, గుగులోతు రాంబాబు, వల్లెపు వెంకటేశ్వర్లు, మోసంగి మురళి, సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్, బూత్ అధ్యక్షులు రాజు, జాటోతు శ్రీధర్, తేజావత్ రాజు, బండి రజని పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలతోనే విద్యార్థుల అభివృద్ధి

**కొత్తగూడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ప్రభుత్వ జూనియర్ కళాశాలతోనే విద్యార్థుల అభివృద్ధి పొందవచ్చని నర్సంపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ అన్నారు. శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు కళాశాలలో చదువుతోపాటు సాంప్రదాయ, క్రమశిక్షణ, మంచి నడవడి నేర్చుకొని వారియొక్క అనుభూతిని తోటి విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం సాంప్రదాయ నృత్యాలు, పాటలు, స్పీచ్ ఇచ్చినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్ననాయక్, కళాశాల అధ్యాపక బృందం దయాకర్, వనమాల, సత్యనారాయణ, పడతయ్య, అశోక్, నాగరాజు, గౌస్, రవి, రాంప్రసాద్, కుసుమ సంధ్య, విజయ్ కుమార్, నిజాముద్దీన్‌లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తగూడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

యాదవ సంఘం మండల అధ్యక్షులు గద్ద అశోక్ ఆధ్వర్యంలో యాదవ సంఘం క్యాలెండర్లను మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, మిషన్ భగీరథ ఏఈ గోపు నరేష్, కొత్తగూడ, గంగారం మండలాల సబ్ ఇన్‌స్పెక్టర్లు నగేష్, ఉపేందర్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు, సీనియర్ అసిస్టెంట్ ఎస్‌కె ఖాదర్‌ల చేతుల మీదుగా శుక్రవారం క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల కార్యదర్శి లింగన్న, యూత్ అధ్యక్షుడు బండి రంజిత్, గౌరవ అధ్యక్షులు సుంకరబోయిన మొగిళి, కొమ్మనబోయిన వేణు, బండి గణేష్, తోటకూరి మధు, గజ్జి రామన్న, బొల్లు రవి, గజ్జి యాదగిరి, పోలె యాకయ్య, లెంకలపల్లి శ్రీను, బొల్లం రవికుమార్, ఐలయ్య, దొంకదువ కుమారస్వామి, వడకల యాకయ్య, చెవ్వ అనిల్, నోముల ప్రశాంత్, జక్కుల సురేందర్, యేషబోయిన సైదులు, కన్నెబోయిన అనిల్, చిన్నలా మల్లేష్, జున్ను రవితేజ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై డీఈఓకు ఫిర్యాదు

## మాడల్ స్కూల్‌లో లోపించిన క్రమశిక్షణ

## ఉపాధ్యాయుడిపై చేయిచేసుకున్న విద్యార్థులు

## విద్యార్థులను,ఉపాధ్యాయులను వేధిస్తున్న ప్రిన్సిపాల్

## ప్రిన్సిపాల్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్

## డీఈఓకు ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు

## సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలువనున్న ఉపాధ్యాయ బృందం



**ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్ పై పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారికి మూకుమ్మడిగా ఫిరా ్యదు చేశారు. ప్రిన్సిపాల్ కారణంగా విదా ్యర్థుల్లో క్రమశిక్షణ లోపించడంతో ఏకంగా ఉపాధ్యాయులపై విద్యార్థులు దాడులకు పాల్పడుతున్నారు. రెండు రోజులుగా ఓ ఉపాధ్యాయుడు, కంప్యూటర్ ఆపరేటర్ లు పాఠశాలను విడిచి వెళ్లారు. ఇదే క్రమంలో అటు విద్యార్థులను ఇటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ వేధింపులకు గురిచేస్తున్నారు. విధిలేని పరిస్థితిలో సదరు మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై జిల్లా కలెక్టర్‌కు, డీఈఓలకు ఫిర్యాదు చేసేందుకు వెళ్ళగా కలెక్టర్ లేకపోవడంతో ములుగు డీఈఓ జి. పాణినికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన ప్రిన్సిపాల్‌గా ఉంటే తామంతా పనిచేయలేమని, విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపించి, నైతికత కోల్పోతారని వారు డీఈఓతో ఆవేదన చెందారు. ఉపాధ్యాయులు డీఈఓకు ఇచ్చిన వినతి పత్రం వివరాలలోకి వెళితే.., జవహర్ నగర్ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్ గత కొద్ది నెలల క్రితం మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా విధుల్లో చేరినప్పటి నుండి ఉపాధ్యాయులను అవహేళన చేస్తూ, ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులను అసభ్య పదజాలంతో మాటా ్లడుతూ అగౌరవ పరుస్తున్నారని తెలిపారు. కొందరు ఉపాధ్యాయులను బెదిరింపులకు పాల్పడడం వల్ల అడిషనల్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశామని అన్నారు. నిత్యం సమస్యలతో ఉన్న ఈ వాతావరణంలో వైస్ ప్రిన్సిపాల్ అయాజ్ ఖాన్‌తో కలిసి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు డీఈఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఓ ఉపాధ్యాయుడితో, ఈ రోజు కంప్యూటర్ టీచర్ ప్రవీణ్ లను బెదిరించడంతో వారు మనస్తాపానికి గురై మాడల్ స్కూల్ విడిచి వెళ్లారు. ప్రిన్సిపాల్ ఆగడాలను భరించ లేక తాము ఫిర్యాదు చేస్తున్నామని వారన్నారు. అలాగే స్టేట్ ఆఫీస్ రూల్ ్స ని అతిక్రమించి ఈ నెల 8 న ఫేర్‌వెల్ పార్టీలో డీజే సౌండ్ సిస్టమ్ పెట్టి తరగతులకు అంతరాయం కల్పించడమే గాక, సాయంత్రం డిజే వ్యక్తి ఓ అమ్మాయిని ఈవ్ టీజింగ్ చేయడం జరిగిందని వారు వినతి పత్రంలో తెలిపారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఆగడాలతో తాము, విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతునా ్నమని, విద్యార్థుల భవిశ్యత్తు దెబ్బతింటుందని వారు పేర్కొన్నారు. ఈ ప్రిని ్స పాల్, వైస్ ప్రిన్సిపాల్ వ్యవహార శైలితో తాము తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని, పనిచేయలేని పరిస్థితి నెలకొందని, వారిపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని మాడల్ స్కూల్ ఉపాధ్యాయులు డీఈఓకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నారు. కాగా జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేద్దామనుకున్న క్రమంలో ఆయన లేకపోవడంతో సోమవారం కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తెలిపారు. డీఈఓకు ఫిర్యాదు చేసిన వారిలో పాలకుర్తి శ్రీధర్, షెక్ యూనుస్ పాషా, ఏ. ప్రవీణ్, జి. కుమార్, కాసుల రవికుమార్, కె. ప్రదీప్, కె. మాధవి, బి. సంధ్య, ఈ రమాదేవి, డి. దివ్య, డి. ప్రణితలు ఉన్నారు.

# సన్ రైజర్స్ హైస్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

## పౌష్టికాహారంతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం

## డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య



**ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ములుగ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్‌లో శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వంటలను ఆయన రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య నియమాలను పాటించాలని తెలిపారు. అలాగే పౌష్టికాహారం తీసుకోవాలని, రుచికరమైన, శుచికరమైన భోజనం తినాలని సూచించారు. కాగా విద్యార్థులు తమ నైపుణ్యాలతో వివిధ రకాల వంటకాలను తయారు చేయడం, పండ్లతో వివిధ రకాల ఆకృతులను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మియాపూర్ భూముల ముచ్చట ముందుకు వచ్చింది

**ప్రభాతవార్తవార్త ప్రతినిధి మహబూబాబాద్:**

ఎక్కడా తగ్గేదెలే అన్నట్లుగానే టిపిసిసి అద్యక్షుడు రేవత్‌రెడ్డి జిల్లాలోని యంపి ఎమ్మెల్యేలపై నేరుగా భూములు అక్రమించుకున్నారని ,అకేరును గుత్తాపట్టుకుని ఉసికె దందా,బెల్లం ,తమ మిల్లుల నుండే రేషన్ తరలింపులు చేస్తూ అదికారంను అడ్డంపెట్టుకుని బారి అవి నీతికి పాల్పడుతున్నారని తాముఅదికారంలోకి వచ్చినవెంటనే కక్కిస్తామని రేవంత్ రెడ్డి నోటి నుండి రావడంతో జిల్లాలో ఒక్క సారిగా రాజకీవేడి రాజుకుంది. సాక్షాత్తు రేవంత్ అరోపణలతోనే, సరిపెట్టుకోకుడా అదారాలు ఉన్నాయని చెప్పడం అప్పుడే అదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాద్యక్షుడు బెల్లయ్యనాయక్ కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్‌లో మరిపెడలోనే విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మానుకోటలో శంకర్‌నాయక్ ఏఏసర్వేనెంరులో ఎంత భూమిని దక్కించుకున్నాడు బలవంతంగా తీసుకున్నది, అక్రమంచుకున్న సర్వేనెంబర్ల వివరాలను వివరించారు.అట్లనే యంపికి సంబందించి హైదరాబాద్‌లోని మియాపూర్‌లో యంపి కవిత పేరిట 500కోట్ల విలువైన భూముల బదలాయింపు అ సర్వేనెంబరు వివరాలను కూడా చెప్పారు. ఇంకా అసైన్డ్ భూమును కూడా అక్రమించుకున్నారని పేదలకడుపుకొట్టి వారు సాగుచేసుకుంటున్న భూములను బలవంతగా లాక్కొన్నారని అందుకు కారణం ముందుగానే కొనుగోలు చేసి శనిగపురంలో ఉన్న సర్వేనెంబరును పేదల భూములకు తగిలించి అక్రమించుకున్నారని బలహీనులైప పేద గిరిజనలు కొట్లాడినా అదికారబలం పోలీసు బలంతో వారిపైననే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని గిరిజనులు జైలులో ఉండగానే ఇక్కడ మెడికల్ కాలేజి నిర్మాణం చేశారని అరోపించారు.అరోపణలు ప్రత్యాపరోపణలతో మూడు రోజులుగా జిల్లా కుతకుత ఉడుకుతున్నది.కాకరేపుతున్నది.చివరికి రేవంత్ జిల్లాలోని వారితో పాటు కెటిఅర్‌ను కూడా వదలలేదు కెటిఅర్‌కూడా భూములను కబ్జాచేశాడని దరణి పేరుతో కోట్ల విలువైన భూములను కొట్లగొట్టిండని ఈ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపితే అవినీతి భూకబ్జాలబాగోతం వెలుగులోకి వస్థదని,అందుకు అదారాలు చూపుతామని, రెడ్యా కవితలు కేవలం భూముల కోసమే పార్టీ మారారు అని మరిపెడ సభలో చెప్పాడు .అయితే రేవంత్ రెడ్డి తన పద్దతి మార్చుకోకుండా ఇలా నోటికి వచ్చినట్లుగా మాట్లాడితే మానుకోట దాట నివ్వమని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హెచ్చరించడంతో అందుకు సవాల్‌గా రేవంత్ దమ్ముఉంటే దాటకుండా అడ్డుకోవాలని వస్తేఇక్కడే మాకార్యకర్తలు బొందపెడుతారని అలా చెయ్యకపోతే తమవారు పేర్లుమార్చుకుంటారని సవాల్ చెయ్యడమేగాకుండా జనం నీరాంజనాల నడుమ పాదయాత్ర సాగింది. ఏమాత్రం వరవడి తగ్గకుండా ఇంకా కార్యకర్తలను ఉత్తేజ పరిచే రీతిలోనే మాట్లాడంతో జనంలో జోషిని నింపాడు యంపి ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి మాట్లాడిన ప్రతిసారి జనం నుండి అనుకూలస్పందన జైకాంగ్రెస్ జై రేవంత్ జై రాహుల్ అంటూ నినాదాలు చేశారు. రేవంత్ తానే చేసిన అరోపణలు రుజువులు ఉన్నాయని తన పాదయాత్రలో చెప్పి గురువారం రాత్రి కొరివీరభద్రుని గుడిలో పూజలు చేసి అక్కడి నుండి ఖమ్మం జిల్లాలోని కామేపల్లికి చేరుకున్నప్పట్టికి రేవంత్ అరోపణల సెగ ఇంకా చల్లారలేదు. మండుతూనే ఉంది.గురువారం ఎమ్మెల్యేవర్గంవారు రేవంత్ అరోపణలను తీవ్రంగా ఖండించగా శుక్రవారం నాడు యంపి మద్దతుదారులు రేవంత్ చేసిన అరోపణలనుతీవ్రంగా ఖండించారు.యంపి ఎమ్మెలేలు అదికారపార్టీ నేతలే ఈముగ్గురిపై రేవంత్ భూకబ్జాలఅరోపణలు చేశారు.యంపి వర్గం ఎమ్మెల్యేవర్గం ఒకే వేదిక ఒకే సెంటర్‌లో రేవంత్ వ్యాఖ్యలకు నిరసన తెలపాల్సి ఉండగా అందుకు బిన్నంగా ఏ వర్గం వారు తమ నేతపై చేసిన అరోపణలు అసత్యమని వేరువేరుగానే సమావేశాలు పెట్టి నిరసన తెలిపారు.బిఅర్ఎస్ కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న అరోపణలు అగేనా లేదంటే ఎన్నికల దాకా ఇదేరీతిలోనే సాగేనా.. మొత్తానికి హాత్ సే హాత్ జోడో యాత్ర మాత్రం జిల్లా లో రాజకీయ వేడిని అంటించింది.

# కోట్లు కొల్లగొడుతున్న రోడ్డు పనులు



రోడ్డంతా దుబ్బగా మారి దిగబడుతుంది. ద్విచక్రవాహనాలు దిగబడి కిందపడుతుండగా ప్రయాణికులకు గాయాలు అవుతున్నాయి. ఆటోలో వెళ్తేనేమో దుమ్ములేసి వెనుక వచ్చే వాహనాలకు కంట్లో దుమ్ముపడి అవస్థలు పడుతున్నారు. ఐటిడిఏ అధికారులు ఈ రోడ్డును ఏనాడు పట్టించుకోలేదంటున్నారు.

## ఈ రోడ్లకు అనుమతులు ఇచ్చిన

## మోక్షం లేనట్లే ...

ఇదే మండలంలోని అంకంపెళ్ళిలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణానికి ఊరట్టం నుండి దొడ్ల వరకు కొండపర్తికి రోడ్డు నిర్మాణానికి మోక్షం లేనట్లేనా అని ప్రశ్నిస్తున్నారు. అంకంపల్లి రోడ్డుకు రూ.60లక్షలు, దొడ్ల రోడ్డుకు రూ.2.5కోట్లు, కొండపర్తి రోడ్డుకు రూ.1.10 కోట్లు వెచ్చించారు. కానీ ఏడాది కాలం దాడుతుంది. ఈ రోడ్ల పనులు కోట్లాది రూపాయలను కొళ్ళగొడుతున్నాయని అంటున్నారు. ఐటిడిఏలోని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు పట్టింపు లేకనే ఈ విధంగా జరుగుతున్నాయంటున్నారు. ఇప్పటికైనా ఐటిడిఏ పీవో పట్టించుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు ఎన్నో అవస్థలు

రెండు సౌకర్యం లేకపోవడంతో గిరిజన ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారు. దామెరవాయి నుండి 5 కిలో మీటర్ల వరకు గల రోడ్డు పనులు అధ్వానంగా చేసి వదిలేశారు. దుమ్ము లేస్తుండడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మిగతా గ్రామాలలో కూడా రోడ్డుకు రావాలంటే ఐదు కిలోమీటర్ల దూరం కాలి నడకన ప్రయాణించాల్సి వస్తుందని అంటున్నారు. ఏజెన్సీ గ్రామాలలోని రోడ్ల నిర్మాణానికి గాను కోట్లాది రూపాయలను వెచ్చించినప్పటికి కాంట్రాక్టర్‌లు పనులను మధ్యలోనే వదిలేశారు. రోడ్ల పనులు మధ్యలోనే నిలిచిపోయాయని అంటున్నారు. జిల్లా కలెక్టర్ పట్టించుకుని రోడ్ల నిర్మాణానికి పూనుకోవాలని అంటున్నారు.



